### బెంగళూరు థియేటర్‌లో...

టెక్నాలజీ హబ్, ఐటీ రాజధానిగా పేరుగాంచిన బెంగళూరులో మహిళల భద్రత తీవ్ర ప్రశ్నార్థకంగా మారుతోంది. బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలే కాదు, చివరికి సినిమా థియేటర్లలో కూడా మహిళలకు రక్షణ కరవవుతోంది. తాజాగా నగరంలోని ఓ సినిమా హాల్‌లో మహిళల వాష్‌రూమ్‌లో ఓ మైనర్ బాలుడు రహస్యంగా వీడియోలు తీస్తూ పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది.


# నిజం చెప్తుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | మంగళవారం | 06-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:356 | పేజీలు: 4 | వెల: రూ.1/-

### అమెరికా ఉపాధ్యక్షుడి
## ఇంటిపై దాడి

- అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసం వద్ద ఘటన
- ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఇంటి కిటికీ అద్దాలు పగిలిపోయినట్లు గుర్తింపు

జనవరి5,(నిజం చెప్తుతాం)
అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసం వద్ద సోమవారం తెల్లవారుజామున కలకలం రేగింది. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సీక్రెట్ సర్వీస్, సిన్సినాటి పోలీసులు సంయుక్తంగా ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



### నల్లమల సాగర్‌ను
# అడ్డుకుంటాం

- పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించం
- పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టును అడ్డుకుంటామన్న మంత్రి ఉత్తమ్
- ఇది ట్రైబ్యునల్ అవార్డుకు, నిబంధనలకు విరుద్ధమని స్పష్టీకరణ
- ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామన్న ప్రభుత్వం
- సీడబ్ల్యూసీ లేఖపై బీఆర్ఎస్ ఆరోపణలను తోసిపుచ్చిన మంత్రి
- రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తామేనని వెల్లడి

హైదరాబాద్,జనవరి5,(నిజం చెప్తుతాం)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాలని భావిస్తున్న పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కరాఖండిగా చెప్పారు. ఈ ప్రాజెక్టును కచ్చితంగా అడ్డుకుని తీరుతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్-1980 అవార్డుకు, అంతర్రాష్ట్ర జల నిబంధనలకు స్పష్టంగా విరుద్ధమని అన్నారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చూపిస్తున్న లేఖ, కేవలం సమాచారం కోసం కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) పంపిన అంతర్గత లేఖ మాత్రమేనని, దానికి ఆమోదం తెలిపినట్టు కాదని తోసిపుచ్చారు. తెలంగాణ ప్రయోజనాలపై ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఇప్పటికే గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, సీడబ్ల్యూసీ, కేంద్ర జలశక్తి శాఖలకు లేఖలు రాశామని, ఈ సంస్థలన్నీ తెలంగాణ వాదనతో ఏకీభవించాయని తెలిపారు.

## ఇరాన్‌లో ఆర్థిక సంక్షోభం



- తదుపరి నోటీసు వచ్చే వరకు ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దని సూచన
- నిరసన జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలన్న విదేశాంగ మంత్రిత్వ శాఖ
- ఇరాన్‌లోని భారతీయ పౌరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

జనవరి5,(నిజం చెప్తుతాం)
ఇరాన్ వెళ్లే భారతీయులకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. తదుపరి నోటీసు వచ్చేవరకు భారతీయ పౌరులు ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు చేయకుండా ఉండాలని సూచించింది. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయ పౌరులు, భారత సంతతికి చెందినవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది.ఇరాన్ తీవ్ర ఆర్థిక సంక్షభంలో కూరుకుపోయింది. దేశవ్యాప్తంగా నిరసనలు తీవ్రమవుతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పాటు కరెన్సీ విలువ దారుణంగా పతనమైంది.

### మదురోను ఫెడరల్ కోర్టులో హాజరుపరిచిన
## అమెరికా అధికారులు

- వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను పట్టుకున్న అమెరికా దళాలు
- నార్కో టెర్రరిజం ఆరోపణలపై న్యూయార్క్ ఫెడరల్ కోర్టులో విచారణ
- బెయిల్ లభించే అవకాశం లేదని అంచనా



జనవరి5,(నిజం చెప్తుతాం)
వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అమెరికా అధికారులు ఫెడరల్ కోర్టులో హాజరుపరిచారు. నార్కో టెర్రరిజం సహా పలు తీవ్రమైన ఆరోపణలపై వారిని విచారిస్తున్నారు. వెనిజులాలో అమెరికా దళాలు జరిపిన మెరుపుదాడిలో శనివారం పట్టుబడిన వీరిని న్యూయార్క్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఫెడరల్ జడ్జి అల్విన్ హెల్లర్‌స్టెయిన్ ఎదుట వారిని ప్రవేశపెట్టారు.భారీ భద్రత నడుమ మదురో దంపతులను బ్రూక్లిన్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ నుంచి హెలికాప్టర్‌లో మాన్‌హాటన్‌లోని కోర్టుకు తరలించారు.



### ఒడుదొడుకుల మధ్య నష్టాల్లో ముగిసిన
## మార్కెట్లు

- సెన్సెక్స్ 322 పాయింట్లు, నిఫ్టీ 78 పాయింట్లు నష్టపోయిన వైనం
- ట్రేడింగ్ మధ్యలో సరికొత్త రికార్డు స్థాయిని తాకిన నిఫ్టీ
- ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఒడుదొడుకుల మధ్య నష్టాలతో ముగిశాయి. ట్రేడింగ్ ఆరంభంలో ఉత్సాహంగా కనిపించినా, అధిక స్థాయిల వద్ద మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు కిందకు జారాయి. దీనికి తోడు వెనిజులాలో అమెరికా సైనిక చర్య వంటి అంతర్జాతీయ పరిణామాలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

## బంగ్లాదేశ్‌లో ఆగని మారణకాండ

- జషోర్ జిల్లాలో రాణా ప్రతాప్‌పై దుండగుల కాల్పులు
- ఇటీవలి వారాల్లో ఇది ఐదో ఘటనగా నమోదు

జనవరి5,(నిజం చెప్తుతాం)
బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలపై దాడుల పరంపర కొనసాగుతోంది. దేశంలో నెలకొన్న అశాంతి నేపథ్యంలో, తాజాగా మరో హిందూ వ్యక్తిని గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. ఇటీవలి వారాల్లో ఇది ఐదో ఘటన కావడం గమనార్హం.




## కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం

- ఉదయగిరి, రాయదుర్గంలో ఎంపీపీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణ
- వైసీపీ ఎంపీటీసీలపై దాడులు, కిడ్నాప్‌లకు పాల్పడ్డారని విమర్శ



అమరావతి,జనవరి5,(నిజం చెప్తుతాం)
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్, కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాధారణ ఎంపీపీ ఎన్నికల్లో సైతం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎన్నికలను బలప్రదర్శన వేదికగా మార్చారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.



### బంగారం, వెండి ధరల్లో
## భారీ జంప్

- వెనెజువెలా అధ్యక్షుడి అరెస్ట్‌తో భగ్గుమన్న బంగారం, వెండి
- పెట్టుబడిదారుల్లో పెరిగిన సేఫ్ హెవెన్ డిమాండ్
- సోమవారం ట్రేడింగ్‌లో భారీగా పెరిగిన పసిడి, వెండి ఫ్యూచర్స్

అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షతమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు పరుగులు తీస్తున్నారు. అమెరికా బలగాలు వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అదుపులోకి తీసుకోవడంతో సోమవారం పసిడి, వెండి ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఈ పరిణామంతో పెరిగిన ःసేఫ్ హెవెన్ డిమాండ్ః బులియన్ మార్కెట్‌కు రెక్కలు తొడిగింది.

### కలెక్షన్ కింగ్‌లుగా
# రెండు క్వారీలు...

### పలుగుల, పుసుపల్లి, పేరుతోనే అధికారులు సైలెంట్

- శాఖ పేరు మీద రోజుకు 30 వేలు,అందిస్తే చర్యలు ఎలా ఉంటాయి.
- ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలను లెక్కచేయని, టీజీఎండిసి, వసూళ్లకు సహకారం.
- అక్రమ వసూళ్లపై నిశ్శబ్దం ఎందుకు, సాండ్ పాలసీ ఎక్కడ.
- అదనపు వసూళ్లకు, చెక్ పెట్టకుంటే, ఖజానాకు గండి పడడం ఖాయం.



మహాదేవపూర్,జనవరి 5 (నిజం న్యూస్)
జయశంకర్ జిల్లాలో అదనపు వసూళ్ల పేరుతో కలెక్షన్ కింగ్ లుగా చలామణి అవుతూ, లోడింగ్ పేరుతో లక్షల రూపాయలు ఇప్పటికే సొమ్ము చేసుకొని, అక్రమ వసూళ్లపై భూగర్భ జల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలను, తుంగలో తొక్కి, లోడింగ్ చార్జీల పేరుతో, పలుగుల ఎనిమిది పుసుపుపల్లి పార్ట్ 2 పేరుతో...నిర్వహించబడుతున్న ఈ రెండు ఇసుక క్వారీలకు, టీజీఎండిసి ...


మిగతా 8వ పేజీలో..




### ఈ నెల 18న మేడారంకు
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- జనవరి 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర
- ఈ నెల 19న మేడారం గద్దెల పునరుద్ధరణ
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దెల పునరుద్ధరణ

హైదరాబాద్,జనవరి5,(నిజం చెప్తుతాం)
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న మేడారం వెళ్లనున్నారు. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే మహా జాతరకు ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. అమ్మవార్ల గద్దెల పునరుద్ధరణతో పాటు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.వేలాది మంది భక్తులు నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షకై ఉచిత కోచింగ్‌ని వినియోగించికోవాలి

**- రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు**

గుడిహత్నూర్, జనవరి 5 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ద్వారా అందిస్తున్న గురుకుల ప్రవేశ పరీక్షకై ఉచిత కోచింగ్ ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు అన్నారు.సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్,బిసి వెల్ఫేర్ లలో5 వతరగతి లో ప్రవేశానికై ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ 45 రోజుల ఉచిత కోచింగ్ ని సద్వినియోగం చేసుకోవాలని అయన అన్నారు.ఈ కోచింగ్ ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల 30 నిముషాలు ఉంటుందని గుడిహత్నూర్ మండల విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకొని మెరుగైన ఫలితాలతో గురుకులాల్లో ప్రవేశం




పొందాలని అయన అన్నారు.విద్యార్థులకు అండగా వారు నాణ్యమైన విద్య బోధనను కొనసాగించుటకు రత్న సాన్వి వెల్ఫేర్ సోసైటీ ఎల్ల వేళల కృషి చేస్తుందని ఆయన అన్నారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా గైని సాయి మోహన్

**- బహుజన రాజ్యస్థాపనే లక్ష్యంగా ఉద్యమం గైని సాయి మోహన్**

జనవరి 05:(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా గైని సాయి మోహన్ను నియమిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకానికి సంబంధించి జిల్లావ్యాప్తంగా సామాన్య ప్రజలు, బహుజన వర్గాల నుంచి విశేష స్పందన వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్ మాట్లాడుతూ,"నిర్మల్ జిల్లాలో ఎస్సీ ఎస్టి బిసి మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారంలో తగిన భాగస్వామ్యం కల్పించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన లక్ష్యం. ఇన్నాళ్లూ కొద్దిమంది చేతుల్లో బందీ అయిన పాలనను విడిపించి, బడుగు బలహీన వర్గాల ముంగిటకు తీసుకువెళ్తాం. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో నిర్మల్ గడ్డపై సామాన్యుల గొంతుకను బలంగా వినిపిస్తాం" అని స్పష్టం చేశారుతన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్నకు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్



రాజ్కు గైని సాయి మోహన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుప్రజా పోరాటాలే అజెండా0బహుజన ఐక్యత: జిల్లాలోని దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మైనారిటీల హక్కుల కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు.వార్డు స్థాయి కమిటీలు: త్వరలోనే జిల్లా కమిటీని ప్రకటిస్తామని, అందులో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తామని వెల్లడించారు.నిర్మల్ గడ్డపై మార్పు: రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా రెపరెపలాడేలా కార్యాచరణ రూపొందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# పేదలు ఆత్మగౌరవంతో ఇందిరమ్మ ఇళ్లలో జీవించడమే ప్రభుత్వ ధ్యేయం - ఆడే

నేరడిగొండ / సోనాల : జనవరి 05 (నిజం న్యూస్, ప్రతినిధి ):నేడు సోనాల మండలం లోని గుట్ట పక్క తండాకు చెందిన మట్ట షేర్ సింగ్ అరుణ బాయి ల ఇందిరమ్మ ఇల్లులు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ రిబ్బన్ కట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చిత్రపటంతో గృహప్రవేశం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గత 10 ఏళ్లలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా పేద ప్రజానీకాన్ని పేద ప్రజల ఆత్మ గౌరవాన్ని నిండా ముంచారని 2014కు ముందు ఇందిరమ్మ ఇళ్ల జాతర 2024 తర్వాత మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల జాతర మొదలైందని పేద ప్రజలు ఆత్మ గౌరవంతో జీవించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి ఐదు లక్షలతో ఇల్లు నిర్మించి ఇస్తుందని రానున్న రోజుల్లో కూడా మరిన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేద ప్రజలను ఆదుకుంటుందని తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు ఆడే గజేందర్ ని శాలువాలతో సన్మానించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సర్పంచ్ ల సంగం మండల అధ్యక్షులు వినోద్, సర్పంచులు



శ్రీరామ్, లక్ష్మణ్, పూజా సంగ్రామ్, సోనాల పట్టణ అధ్యక్షులు అనిల్ సినియర్ నాయకులు గాజుల పోతన్న, కసిరె పోతన్న, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ పోశెట్టి, బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షులు జూంగాల భోజన్న, మాజీ సర్పంచ్ రాందాస్,నాయకులు మాధవ్ రావ్ పటేల్, అమృత రావ్, శెంకర్, బాలాజీ, జ్ఞానేశ్వర్,వినోద్, సోమన్న, ప్రకాష్, ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్, కృష్ణ, అంకుష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# టెంబరేణిలో కాటన్ సెర్చ్ కార్యక్రమం ( ఏ ఎస్ పి ) సాయికృష్ణకు ఘన సన్మానం

జనవరి 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) టెంబరేణి గ్రామంలో కాటన్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన నిర్మల్ అదనపు ఎస్పీ ( ఏ.ఎస్.పి) సాయికృష్ణ ని గ్రామస్తులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ, ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రతకే కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. చట్టాలు, హక్కులు, బాధ్యతలపై ఆయన విపులంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ సీఐ కృష్ణ, నిర్మల్ ఎస్సై లింబాద్రి, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, నర్సాపూర్ (జి) ఎస్సై గణేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.అలాగే గ్రామ



సర్పంచ లలిత శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బ్యాగరి ముతన్న, జిల్లా ముదిరాజ్ కోర్ కమిటీ నాయకులు దాసరి శంకర్ ముదిరాజ్తో పాటు పలువురు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గుండె పోటుతో కానిస్టేబుల్ మృతి

గుడిహత్నూర్, ఆదిలాబాద్ జనవరి 5 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది, 2012 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ (38), సోమవారం గుండెపోటుతో మరణించాడు, ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో విధులు



నిర్వహిస్తున్న, ఆయన సోమవారం ఉదయం ఇచ్చోడా లోని తన నివాసం లో ఉండగా ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారు, గమనించిన కుటుంబ సభ్యులు, వెంటనే ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యం లో ప్రాణాలు విడిచాడు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**- కానిస్టేబుల్ అంతః క్రియలలో పాల్గొని, పార్థివ దేహానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ**

నేరడిగొండ / సోనాల జనవరి 05( నిజం న్యూస్, ప్రతినిధి)::-బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, జిల్లా పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ మరణం తీరని లోటుని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈరోజు ఉదయం ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు వదిలిన నిర్వర్తిస్తున్నటువంటి 2012 బ్యాచ్ కానిస్టేబుల్ రాథోడ్ విలాస్(35) కు ఈరోజు ఉదయం ఇచ్చోడ లో మన స్వగృహం నందు గుండెపోటు రావడంతో, ఇచ్చోడ నుండి ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించే క్రమంలో హాస్పిటల్ నందు పరమపదించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వెంటనే తన స్వగ్రామం సోనాల మండలం సంపత్ నాయక్ తండ నందు జరుగుతున్న అంతః క్రియలలో పాల్గొని కానిస్టేబుల్ పార్తివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించడం జరిగింది. స్వర్గస్తులైన కానిస్టేబుల్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తక్షణ సహాయర్థం అంతః క్రియల



ఖర్చులకై కుటుంబ సభ్యులకు 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ మరణం తీరని లోటుని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు వ్యవస్థ అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐలు డి గురు స్వామి, ఎం ప్రసాద్, ఎస్సైలు సాయన్న, సంజయ్ కుమార్, శ్రీ సాయి, పోలీసు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గిన్నెల సత్యనారాయణ, తోటి పోలీసు మిత్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవునిగూడ బీసీ సంఘం ఏకగ్రీవ ఎన్నిక!!

జన్నారం,జనవరి 05,(నిజం చెపుతాం న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామంలో సోమవారం రోజున బీసీ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా సిరిపురం లింగన్న,అధ్యక్షులుగా కొంతం సత్తయ్య,ఉపాధ్యక్షులుగా చాట్ల దేవయ్య,ప్రధాన కార్యదర్శిగా ఓడ్నల మల్లేష్,కార్యదర్శిగా ఒడిపెల్లి రాజన్న,ప్రచార కార్యదర్శిగా ఒడిపెల్లి వెంకటేష్,సలహాదారులుగా ఆకుల నర్సయ్య,ఏడెల్లి దేవయ్య,ఓడ్నల రమేష్,మచ్చ తిరుపతి,గోనె నారా గౌడ్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు బీసీ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.బీసీ సంఘం ఉన్నతి కోసం కృషి చేస్తామని,సంఘం ప్రయోజనాలకు కట్టుబడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మ వెంకటేశ్వర ఆలయం లో అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు

గుడిహత్నూర్, తలమడుగు జనవరి 5 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)తలమడుగు మండలం లోని బరంపూర్ గ్రామం లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో, కజ్జర్ల గ్రామానికి చెందిన దేవారెడ్డి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు పాల్గొన్నారు, ఆయన వెంట గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోక గణేష్ రెడ్డి, శాస్త్రి తదితరులు ఉన్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**- జిల్లాలో తొలి తీర్మానం చేసిన ధన్నూర్ - బి గ్రామపంచాయతీ పాలకవర్గం**

నేరడిగొండ /బోథ్ జనవరి 05 (,నిజం న్యూస్, ప్రతినిధి ):వలసల నివారణకు, పేదరిక నిర్మూలనకు, గ్రామీణ పేదల ఉపాధి కోసం 2005లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృతంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, బోథ్ మండల పరిధిలోని ధన్నూర్ బి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎల్మా రోహిణి-వినయ్ రెడ్డి అధ్యక్షతన పాలకవర్గం ఏకవాక్య తీర్మానం చేసిందిఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్మరోహిణి-వినయ్ రెడ్డి మాట్లాడుతూ పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90% మరియు 10% కేటాయించాలని, దేశ స్వాతంత్రం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ పేరు మీద పథకాన్ని అలాగే కొనసాగించాలని, విబి జీ రాం జీ చట్టంలో అనేక లోపాలు ఉ



న్నాయని, వాటిని సవరించాలని డిమాండ్ చేశారు.మొదటిసారి గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న సమస్యలు, మౌలిక వసతులు కల్పన, మురుగునీటి నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటుకు సంబంధించి పలువురు వార్డు మెంబర్లు సమావేశంలో సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, ఉప సర్పంచ్ కారం సుజాత, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్,బైంసా రహదారిపై మృత్యుఘోషకు టోల్ యజమాన్యులే బాధ్యత

**- జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆమ్ ఆద్మీ పార్టీ ఫిర్యాదు**

జనవరి 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్,బైంసా61 ఎన్ హెచ్ జాతీయ రహదారిపై టోల్ ప్లాజా ఏర్పాటు చేసిన నాటి నుండి జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలు, వందలాది అమాయకుల మృతులపై సమగ్ర విచారణ జరిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి, జిల్లా ఎస్పీ కి విడివిడిగా వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ, టోల్ వసూళ్లు ప్రారంభమైనప్పటి నుంచి ఈ రహదారి 'మృత్యుదారి'గా మారిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా టోల్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రమాదాల తీవ్రతటోల్ ప్రారంభమైన నాటి నుంచి జరిగిన వివిధ ప్రమాదాల్లో 120 మందికి పైగా మృతి చెందారు.రహదారిపై కనీస భద్రతా చర్యలు లేకపోవడం వల్ల 450కి పైగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.సుమారు 200 మందికి పైగా తీవ్ర గాయాలతో శాశ్వత వైకల్యానికి గురయ్యారు.అధికారుల దృష్టికి తీసుళ్లిన ప్రధాన సమస్యలు రక్షణ గోడల లేమి : మాతేగావ్ వంతెన, దిలావర్‌పూర్ మలుపులు, సిర్గాపూర్ క్రాస్ రోడ్స్ వంటి ప్రమాదకర ప్రాంతాల్లో క్రాష్ బారియర్స్, హెచ్చరిక బోర్డులు పూర్తిగా లేవు. వైద్య సేవల వైఫల్యం : టోల్ నిబంధనల ప్రకారం ఉండాల్సిన 24/7 హైవే అంబులెన్స్, పెట్రోలింగ్ సేవలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. నిర్వహణ లోపాలు రోడ్డుపై గుంతలు, డివైడర్ల వద్ద వెలుతురు లేకపోవడం వంటి సమస్యలపై టోల్ యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్లు :ప్రమాదాలకు కారణమవుతున్న టోల్ యాజమాన్యం, సంబంధిత కాంట్రాక్ట్ సంస్థపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.రహదారిని నాలుగు వరుసల (4-లేన్) మార్గంగా అభివృద్ధి చేసి భద్రతా ప్రమాణాలు అమలు చేసే వరకు టోల్ వసూళ్లు తక్షణమే నిలిపివేయాలి.మృతుల కుటుంబాలు, బాధితులకు టోల్ నిధుల నుంచే తగిన నష్టపరిహారం చెల్లించాలి.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న టోల్ ప్లాజాపై జిల్లా యంత్రాంగం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో టోల్ ప్లాజాను ముట్టడిస్తామని సయ్యద్ హైదర్ హెచ్చరించారు.

# విద్యార్థి దినోత్సవంగా ముక్తా సాళ్వే జయంతి

**- ఘనంగా ఉత్తమ విద్యార్థి ముక్తా సాళ్వే 185వ జయంతి ఉత్సవం**

ఇచ్చోడ జనవరి 05,(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని ఇంగ్లాండ్ మహారాణి మనస్సును గెలిచి, మహాత్మా జ్యోతిబా పూలే మాతా సావిత్రి బాయి పేర్లను నిలబెట్టిన మొదటి ఉత్తమ విద్యార్థి ముక్తా సాళ్వే 185వ జయంతి వేడుకలను మాంగ్ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇచ్చొడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాంగ్ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గాడేకర్ పరశురామ్ మాంగ్ అధ్యక్షతన ఈ వేడుకలను ః విద్యార్థి దినోత్సవంః పేరిట ఘనంగా నిర్వహించారు. ముఖ్య అథితిగా హాజరైన మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి గాయ్ కాంబ్లే కుషాల్ రావ్ మాట్లాడుతూ విద్యా జ్ఞానమే దివ్య ఔషధం అని ఘనంగా చాటి చెప్పి విద్యార్థులకు మార్గదర్శిగా మహిళలకు గొంతుకగా నిలిచినా ముక్తా సాళ్వే జయంతిని విద్యార్థి దినోత్సవంగా నిర్వహించి, ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మాంగ్ సమాజానికి చెందిన గ్రామాల సర్పంచ్ లకు, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్రా గ్రామ పంచాయతీ సర్పంచ్ గాయక్వాడ్ జైపాల్ మాంగ్ మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గొట్ము మధుకర్, గాడేకర్ సంజయ్, మాంగ్ సమాజ్ ముత్రా గ్రామ అధ్యక్షులు యాంకుడ్కే తిరుపతి మాంగ్, మాంగ్ సమాజ్ టెంబీ గ్రామ అధ్యక్షులు జాదవ్ గణేష్ మాంగ్,రుద్ర గోత్ముక్లే , రాణి గొత్ము వివిధ గ్రామాల మాంగ్ సమాజ్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ను కలిసిన మాజీ మంత్రి జోగు రామన్న

గుడిహత్నూర్, ఆదిలాబాద్ జనవరి 5 2026 (నిజం చెపుతాం ప్రతినిధి) ఎమ్మెల్యే పాయల శంకర్ కాంగ్రెస్ తో కలిసి డ్రామాలు చేస్తూ సోయా కొనుగోళ్లపై బిజెపి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసేందుకు వెనుకాడుతున్నారు రైతుల పక్షన బి ఆర్ ఎస్ పార్టీ చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో మా ప్రాణాలను సైతం పనంగా పెట్టి రైతు సమస్యల పరిష్కారానికి ముందుంటామని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో రైతంగం పూర్తిగా మోసపోతూ ఉంటే జిల్లా కలెక్టర్ వేసిన కమిటీ సైతం రైతుల పక్షన మోసపూరితంగా తయారైందని మాజీమంత్రి జోగురామన్న ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జోగు రామన్న గారి ఆధ్వర్యంలో కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో రైతులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ర్యాలీగా తరలివచ్చి కలెక్టరేట్ ముందర బైఠాయించారు రైతు వ్యతిరేక విధానాలపై నినాదాలతో



హోరెత్తించారు రైతులకు న్యాయం జరిగేంతవరకు బి ఆర్ ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమం చేపడుతూ ఉంటుందని హెచ్చరించారు అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవిని కలిసి వినతి పత్రం అందజేసి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# కన్నుగట్ట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

ఇచ్చోడ జనవరి 05,(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ మండలంలోని కన్నుగట్ట గ్రామ నూతన మిత్రమండలి అధ్యక్షుడు గొల్ల నారాయణ, ఉపాధ్యక్షుడు కే స్వామి, డి శంకర్,చాకలి గంగయ్య, ఇస్తారి, మహేందర్,పోశెట్టి, కొండయ్య, దుర్గయ్య,రవి,బుచన్న,శంషోద్దిన్,సాయి గ్రామస్తులు కలిశారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు ఆయన దృష్టికి తీస్కెళ్లారు ఈ



సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కాన్నుగట్ట గ్రామ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం అని అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యం అవుతుందని ఆయన అన్నారు.

# ఏలేటి అశ్విన్ రెడ్డిని సన్మానించిన అవార్డుల గ్రహీత - ఆత్రం సుశీల

నేరడిగొండ జనవరి 05 నిజం న్యూస్, ప్రతినిధి : రాష్ట్రపతి ,గవర్నర్ ,ప్రధానమంత్రి చేతులమీదుగా పలు అవార్డులు అందుకున్న సామాజిక కార్యకర్త మరియు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆత్రం సుశీల ఆదిలాబాద్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ, మీరు చేసిన సేవలకు గుర్తింపుగా మీకు వచ్చిన అవార్డులు మన రాష్ట్రానికి మరియు ఆదివాసీ సమాజానికి గర్వకారణమని రాబోయే రోజుల్లో మీ సేవలు మరింతగా గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరువయ్యేలా చూడాలని మరియు బోథ్ మండలం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే లోకల్ బాడీ ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ లింబాజి ,బోథ్



యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ ,సీనియర్ నాయకులు ఏలేటి రాజు రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,ప్రవీణ్ ,నరేష్ రెడ్డి ,నారాయణ ,శివ కుమార్ ,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# లోకేశ్వరం మండలంలోని ఎస్ఎస్సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

జనవరి 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)లోకేశ్వరం మండలంలోని భావనతో మోహన్ రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి విద్యార్థులకు విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ పంచగుడి గడిచిందా పిప్పిరి లోకేశ్వరం లోని కేజీబీవీ జెడ్పి ఎస్ఎస్ రాజుర మన్మధ గ్రామాలలోని జెడ్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు పేద మధ్యతరగతి విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందించడానికి విద్యలో ప్రోత్సాహం కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పాటిల్ తెలిపారు పిల్లల చదివే బలం పిల్లల చదివే వారి నిజమైన ఆస్తి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు ట్రస్ట్ సభ్యులు అందరికీ ట్రస్ట్ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు




# సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డికి సన్మానం

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

అదిలాబాద్ జనవరి 05 (నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొని ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ సమాజ హితానికి అంకితభావంతో సేవలందిస్తున్న ముడుపు మౌనిష్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, సిరిచెల్మ సర్పంచ్ కాల రవీందర్,ఉప సర్పంచ్ అబ్దుల్ అజీమ్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,నాయకులు యండి సద్దాం, రాం లక్ష్మణ్, మౌలానా తదితరులు ఉన్నారు.




# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

ఇచ్చోడ జనవరి 05 (నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని సుంకిడి సర్పంచ్ గణపతి కుమారుడు ఇటీవల ప్రమాదవశాత్తూ గాయపడిన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వారి ఇంటికి వెళ్ళి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసికంగా అధర్యపాడ వద్దు, అండగా మీ వెంటే ఎల్లప్పుడూ ఉంటానని, ఏ అవసరం ఉన్న తోడుగా, అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ప్రజల దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలి

– కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు

జనవరి 05, నిర్మల్:-ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.

ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి గృహాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేస్తూ ఉండాలని తెలిపారు. పిల్లలకు వసతి గృహాల్లో కల్పిస్తున్న వసతులు, తదితర వివరాలు అన్నింటినీ ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లలో తప్పనిసరిగా పొందుపరచాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు పదవతరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ, వారి వార్షిక పరీక్షల సన్నద్ధత వివరాలు తెలుసుకుంటూ, వారి అనుమానాలు, ఒత్తిడులను దూరం చేయాలని తెలిపారు. జనవరి ఒకటి నుంచి ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని ఈ నెల 31 తేదీ



వరకు విజయవంతంగా కొనసాగించాలని అన్నారు. పోలీసు, కార్మిక, శిశు సంక్షమ, తదితర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బాల కార్మికులను బంధ విముక్తులు చేయాలని వివరించారు. బాల కార్మికులను గుర్తిస్తే, 1098 బాలల సంరక్షణ హెల్ప్ లైన్ నంబరుకు సమాచారం అందించే విధంగా ప్రజల్లో అవగాహన కలిగించాలని తెలిపారు. జిల్లాలో యూరియా పంపిణీలో రైతులకు ఎటువంటి ఇబ్బందికి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. నర్సరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నూతన సంవత్సరంలో, శాఖల వారిగా సంవత్సరం పాటు చేపట్టబోయే పనులకు సంబంధించి, మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సర ప్రణాళికలు రూపొందించుకొని, లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలకు సంబంధించిన పుష్కర ఘాట్ల ఏర్పాట్ల గురించి, తహశీల్దార్లు నిర్దేశించిన ప్రొఫార్మాలో వివరాలు వెంటనే అందించాలని తెలిపారు.

అనంతరం ఎస్సీ విద్యార్థులకు అందించే ఉపకారవేతనాలకు సంబంధించి, కలెక్టర్ అధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల కార్యవర్గం ఏర్పాటు.

ఇచ్చోడ జనవరి 05 (నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలములోని వివిధ గ్రామ పంచాయితీ లో ఎన్నికైన నూతన సర్పంచ్ లు అందరు కలిసి కార్యావర్గాని ఏర్పాటు చేసుకున్నారు .అధ్యక్షులు రాథోడ్ రమేష్ అలాగే అధ్యక్షులు గా నర్వాటే ఈశ్వర్, ఉపఅధ్యక్షులు షేక్ సైనాజ్ బీ, షేక్ అజిస్, జాధవ్ ప్రియాంక, ప్రధాన కార్యదర్శి గా రాంచందర్, రాథోడ్ లత, శాంతబాయి, లలితబాయి, గౌరవ సభ్యులుగా -సరిప బీ, ముండే జయశ్రీ, శోభరాని, సుమన్ బాయి, శకుంతల, ఖాతున్ బీ...అందరు సర్పంచ్ లు సమావేశం ఏర్పాటు చేసి ఇచ్చోడ మండల సర్పంచుల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, మాజీ



సర్పంచ్ పాండురంగ్, రషీద్, ప్రవీణ్, నర్వాడే రమేష్,మహేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హక్కును భరించే జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**

హుజూర్నగర్ మండలం జనవరి 5 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలంలో పట్టణంలోని అమరవీరుల స్మారక భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హుజూర్నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో జి రాంజీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మట్టపల్లి సైదులు పాల్గొని మాట్లాడుతూ రాంజీ చట్టాన్ని రద్దుచేసి 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరినారు కేంద్రాల్లో మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రాంజీ చట్టాన్ని తేవడం గ్రామీణ పేదలకు వ్యవసాయ కార్మికులకు కూలీలకి చేసిన ఘోరం నమ్మకద్రోహం అని ఇది దేశ ప్రజల ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజున అన్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎవరో దయ దక్షణాల మీద రాలేదని అది ప్రజల పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టబద్ధమైన ఉపాధి హక్కు అని అన్నారు పని అడిగితే పని ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పైమోపిన చట్టమని అలాంటి హక్కు ఆధారిత చట్టాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు ఇప్పుడు తీసుకువచ్చిన చట్టం కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ఇవ్వబడే భిక్షంగా మార్చాలని ఆవేదన వ్యక్తం చేశారు రెండు రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పని పొందే హక్కుగా ఉన్న చట్టాన్ని కార్పొరేట్ శక్తుల కోసం కూల్చివేశారని పేదల ఉపాధి పై వారి జీవనం పై బిజెపి ప్రభుత్వం బుల్డోజర్ మూడోలను అమలు చేస్తుందని విమర్శించారు మహాత్మా గాంధీని చంపిన ఘాట్సే వారసులే ఈరోజు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని




కూడా చంపి మతతత్వం రంగును పులవటానికి రాంజీ వచ్చే విధంగా బిల్లును తీసుకొచ్చారని తెలిపారు నాడు రైతాంగానికి వ్యతిరేకంగా మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతన్న ఉద్యమించి స్ఫూర్తితో 2005 మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించడానికి జిరామ్ కోసం రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజాసంఘాలు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య వాద శక్తులు అందరూ ఐక్యంగా పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ అధ్యక్షన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి శ్రీనివాస్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దిగ్గీ బ్రహ్మం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శిలం శ్రీను వటేపు సైదులు తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి రేపాకుల మురళి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుండు సైదయ్య జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నారాయణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తంగెళ్ల గోపరాజు తురక వీరయ్య పట్టణ నాయకులు తిరపయ్య పంగావెంకట్ గుగ్గిళ్ళ నరసింహారావు వెంకన్న నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఎస్సై బండి మోహన్ బాబు

హుజూర్ నగర్ జనవరి 5 నిజం చెపుతాం న్యూస్ మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎస్.ఐ బండి మోహన్ మున్సిపల్ సిబ్బందితో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హుజూర్ నగర్ పురపాలక సంఘ పరిధిలో గల28 వార్డులలోని పోలింగ్ కేంద్రాలు,వాటిలో గల వసతులను పరిశీలించామన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు



# ఎస్.టి.యు క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్ నగర్ జనవరి 5 నిజం చెపుతాం న్యూస్ ఎస్టియు 2026 నూతన క్యాలెండర్ ను హుజూర్ నగర్ ఎంఈఓ సైదా నాయక్ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల దయనందన జీవితంలో క్యాలెండర్ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు.మనం ఏ పని చేయాలన్నా క్యాలెండర్ లో ఉన్న తేదీలను అనుసరిస్తామని, దానికి అనుగుణంగా మన కార్యాచరణ రూపొందించుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలూరి అంజయ్య,రాష్ట్ర కార్యదర్శి అత్తి వెంకటేశ్వర్లు,ఎస్టియు నాయకులు ఆర్ శ్రీనివాసరావు,మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నరసింహారావు,మండల ఆర్థిక కార్యదర్శి




జక్కుల జయరాం, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంకతి అప్పయ్య, బొల్లం వెంకటేశ్వర్లు, మైసయ్య,రాంబాబు, నాగ మోహన్ రావు నెహ్రూ నాయక్ పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**- నాగారం ఎస్ఐ చిరంజీవి**

నాగారం, డిసెంబర్ 05.నిజం చెపుతాం...జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నాగారం మండల కేంద్రంలో నాగారం పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈనెల 31వ తేదీ వరకు మండలంలో రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు విద్యార్థులకు పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని




వేగంగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయకూడదని తెలిపారు.బైక్ ర్యాలీ కార్యక్రమం నందు స్థానిక పౌరులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం ద్వారా నేలసారం పెరుగుతుంది

**నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్**

గరిడేపల్లి జనవరి 5 (నిజం చెపుతాం) భూసారాన్ని పెంపొందించుకోవాలంటే మరియు నాణ్యమైన పంటలతో పాటు స్థిరమైన దిగుబడులను సాధించాలంటే సేంద్రియ ఎరువుల వినియోగం అత్యంత అవసరమని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్), రాజేంద్రనగర్, హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ అన్నారు. సోమవారం రోజు కేవీకేఉగడ్డిపల్లిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతుల కోసం నిర్వహించిన ఐదు రోజుల సేంద్రియ వ్యవసాయ నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘకాలంగా రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేలలో సేంద్రియ కర్బన్ శాతం తగ్గి, నేల జీవశక్తి దెబ్బతింటోందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయ విధానాలు అవలంబించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన రైతులకు ట్రైనింగ్ మాన్యువల్ కిట్, జీవన ఎరువులు, పప్పు పిండి, బెల్లం, వేస్ట్ డీకంపోజర్ తదితర సేంద్రియ ఇన్‌పుట్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం నార్మ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు ప్రోగ్రామ్ డైరెక్టర్ డా. యం. బాలకృష్ణన్ మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయ విశిష్టత, దాని ద్వారా కలిగే ఆర్థిక లాభాలు, తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేయగల మార్గాలు, అలాగే సేంద్రియ ఉత్పత్తుల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు




పెంపొందించుకోవచ్చని రైతులకు వివరించారు.కేవీకే గడ్డిపల్లి ఇన్‌చార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి. నరేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం అధికంగా ఉపయోగిస్తున్న రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వల్ల నేల గుల్లబారిపోవడం, నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం, సూక్ష్మజీవుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. కాబట్టి రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించి నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. అలాగే కేవీకే గడ్డిపల్లిలో రైతుల కోసం నిర్వహిస్తున్న వివిధ శిక్షణా కార్యక్రమాలు, విస్తరణ కార్యకలాపాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ , ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. యం. బాలకృష్ణన్, కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్, సి.హెచ్. నరేష్, ఎ. కిరణ్, డి. ఆదర్శ్, డా. పి. అక్షత్ సాయి, ఎన్. సుగంధితో పాటు సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.

# సంఘటిత ఉద్యమాల ద్వారానే కార్మిక వర్గ సమస్యలు పరిష్కారం అవుతాయి

**- గొడ్డలి నరసయ్య టియుసిఐ జిల్లా అధ్యక్షులు**

నాగారం,డిసెంబర్ 05.నిజం చెపుతాం...

తిరుమలగిరి మండల కేంద్రంలోని కామ్రేడ్ పొట్లరామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ ) తుంగతుర్తి డివిజన్ జనరల్ బాడీ సమావేశం, టి యు సి ఐ జిల్లా కమిటీ సభ్యుడు కామ్రేడ్ దర్శనం రమేష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గొడ్డలి నరసయ్య మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక దివాలా కోరు విధానాల వలన కార్మిక వర్గం అనేక కష్టాలను ఎదుర్కొంటుందని ఆయన ఆవేదన చెందారు. సంఘటిత అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలను పాలకవర్గాలు గాలికి వదిలేసి, బడా పెట్టుబడిదారుల కార్పొరేట్ శక్తుల ఆస్తులు పెంచుకునే విధంగా కార్మిక చట్టాలను రూపొందిస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మికుల శ్రమతో పాటు అదనపు శ్రమను కూడా బడా పెట్టుబడిదారీ వర్గానికి దోచి పెట్టుటకు అనేక చట్టాలను రూపొందిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకురావడం, గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం ఈ కుట్రలో భాగమే అని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ఫాసిస్ట్ ప్రభుత్వం, పేర్లు మార్చడం, ప్రజల మధ్య మత చిచ్చులు పెట్టడం, మత ఉన్మాదం పెంచడం




తప్ప కార్మిక వర్గానికి చేసిన మేలు ఏమీ లేదని ఆయన ఆరోపించారు. అందుకే కార్మిక వర్గం సంఘటితంగా ఉద్యమాలు నిర్వహించి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి డివిజన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దర్శనం రమేష్, ఉపాధ్యక్షులుగా గోపు సుధాకర్ రెడ్డి ఈదల ఉపేందర్, కార్యదర్శిగా పరిపటి యాదవ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా మూరగుండ్ల జాను బత్తిని శ్రీనివాసులు, కోశాధికారిగా పత్తేపురం వెంకన్న, మరొక 9 మంది సభ్యులని కమిటీ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు, హమాలీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# యూరియా కష్టాలకు కారణం ఎవరు

**బ్లాక్ లో ఎక్కువ ధరకు దొరుకుతున్న యూరియా షాపులలో దొరకక పోవడానికి కారణం ఎవరు**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**

గరిడేపల్లి జనవరి 5 (నిజం చెపుతాం)మాది రైతు ప్రభుత్వం మేము 24 గంటలు రైతుల కోసం పనిచేస్తున్నాము అని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు రైతులు నేడు యూరియా కోసం పడుతున్న కష్టాలను చూసి సిగ్గుతో తలదించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ గత వానాకాలం సీజన్ లో కూడా యూరియా దొరకక రైతులు రోజుల తరబడి తిరిగి, ప్రతి రోజు గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడి ఉండి కూడా యూరియా దొరకక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, చివరికి రైతులు రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేశారని ఆయన అన్నారు. ఈ యాసంగి సీజన్ కు అయినా రైతులకు సరిపడా యూరియాను తీసుకురావాల్సిన ప్రభుత్వాలు, అందు కనుగుణంగా ముందస్తు ప్రణాళికలు చేసుకొని రైతులకు ఇబ్బంది రాకుండా చూడాల్సిన ప్రభుత్వాలు,అది చేయకుండా నేడు కూడా అదే పరిస్థితిని తీసుకొచ్చారని, ఒక్కోరైతు ఒక ఎకరానికి 20 నుండి 30 వేల రూపాయలు ఖర్చుపెట్టి పొలం




సాగు చేస్తే, యూరియా అదును ప్రకారం వె య్యక పోవడం వలన పొలం ఎదగక, వేసింది వేసినట్టే ఉన్నదని ఆయన అన్నారు. రైతులకు సరిపడా యూరియా ను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని ఆయన ప్రశ్నించారు. కేవలం ఓట్లపుడే పాలకులకు రైతులు గుర్తుకొస్తున్నారని,రైతే రాజు అని మాయమాటలు, మాయ కబుర్లు చెప్పి గద్దె నెక్కిన తర్వాత,రైతులను మోసం చేయటం పాలకులకు పరిపాటి గా మారిందని ఆయన అన్నారు. బ్లాక్ లో ఎక్కువ ధరకు యూరియా ను తీసుకొచ్చి, రైతులు తమ పంటలను కాపాడుకోవాల్సి పరిస్థితి నేడు వచ్చిందని, ఈ పరిస్థితి రావటానికి కారణమైన ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు మాయమాటలు చెప్పకుండా వెంటనే స్పందించి రైతుల ఉసురు తగలక ముందే రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

# మున్సిపాలిటీ ఓటర్ల జాబితాపై అఖిలపక్ష సమావేశం





**- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అధ్యక్షతన .**

నేరేడుచర్ల, జనవరి 5/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ ఓటరు జాబితాపై సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకుల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా స్వీకరించారు. అనంతరం కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ నివసించే చోట కాకుండా వేరే వార్డుల్లో ఓట్లు ఉన్నట్లు ఎక్కువ శాతం అభ్యంతరాలు, ఫిర్యాదులు అందాయని, వాటిని సరి చేస్తామని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, బీజేపీ, జనసేన, సీపీఐఎంఎల్ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# పొగ మంచుతో జాగ్రత్తగా ఉండండి మేళ్లచెరువు ఎస్ఐ

మేళ్లచెరువు. జనవరి 5 ( నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో చలి తీవ్రత పొగ మంచు కమ్ముకుంటున్నా వేళ్ళ వాహనదారులు రైతులు అప్రమత్తంగా ఉండాలని మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్ సూచించారు తెల్లవారుజామున రాత్రివేళలో పొగ మంచు వలన రహదారులు సరిగ్గా కనిపించకపోవడం వలన మూలమలుపుల దగ్గర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు వాహనదారులు వేగం తగ్గించి ఆటోలు కూడా పరిమితికి మించి




స్పీడ్ వెళ్లాలని కోరారు రాత్రి వేళల్లో రైతులు పొలం దగ్గర వెళ్లేటప్పుడు విషపురుగులు మరియు పాములు సంచరిస్తాయి కాబట్టి తగు జాగ్రత్తలు పాటించాలని వాహనదారులకు రైతులకు తెలియపరిచారు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఎంతో జాగ్రత్తగా ఉ ఒడాలని వాహనాలను సమయస్ఫూర్తితో నడపాలని హెల్మెట్ ధరించి ప్రాణనష్టం జరగకుండా వాహనాలు నడపాలని హెవీ వెహికల్స్ కూడా స్పీడు తగ్గించి నడపాలని ఆయన సూచించారు

# అమెరికా వెనుజూలా అధ్యక్షుడిని వెంటనే విడుదల చేయాలి

**- సీపీఐ ఎంఎల్ మాస్లైన్ డివిజన్ కార్యదర్శి పల్లయ్య.**

నేరేడుచర్ల, జనవరి 5/నిజం చెపుతాం న్యూస్:అమెరికా అర్ధరాత్రి సమయంలో దాడులు నిర్వహించి బందీగా చేసుకున్న వెనుజూల అధ్యక్షుడు మధురోను, అతని భార్య వెంటనే విడుదల చేయాలని సీపీఐ ఎయిల్ మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైఖరిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దురహంకారంతో అర్ధరాత్రి వేల బాంబుల వర్షం కురిపిస్తూ దురాక్రమణకు పాల్పడడం దారుణం అన్నారు. ఈదాడులను ప్రతీ దేశం ఖండించాలని కోరారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలోని ఖనిజ సంపదను దోచుకోవడం కోసం ట్రంప్ ఇలాంటి




దాడులకు పాల్పడుతున్నాడని అన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన వెనుజూలా అధ్యక్షుడిని, అతని భార్యను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ హుస్సేన్, వాస కరుణాకర్, అంబటి బిక్షం, లెనిన్, వెంకటేశ్వర్లు, రాములు, వెంకటరామిరెడ్డి, నీలమ్మ, పుల్లమ్మ, సావిత్రమ్మ తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.సిఐటియు అనుబంధం

మేళ్లచెరువు. జనవరి 5 ( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం ఈరోజు 2026 క్యాలెండర్ ఎంపీడీవో ఎంఆర్ఓ ఎస్సై సర్పంచ్ చేతులు మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగినది దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చినారు అలాగే కార్మికుల కుటుంబ సభ్యులకి కూడా పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు అలాగే ఈ హెల్పర్ బోర్డులో ఉన్న నిధులను తక్షణమే కార్మికులకు ఆ డబ్బులు అందించాలని డిమాండ్ చేశారు 60 సంవత్సరాలు దాటిన కార్మికులకి 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎస్కే హసన్ కొండలు డి శ్రీను ప్రధాన కార్యదర్శి తర్వాత కార్యదర్శి మండల కార్యదర్శి తిరుపతి మండల కోశాధికారి జి రాము మండల సలహాదారు జి గంగరాజు మండల సోషల్ మీడియా సభ్యులు బాలాజీ ,



గుంటూరు శీను నాగు సైదులు గోపి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మేడారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఘన సన్మానం

నేరేడుచర్ల, జనవరి 5 /నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం మేడారం గ్రామం నూతన సర్పంచ్గా ఎన్నికైన పారేపల్లి సత్యనారాయణను, ఉప సర్పంచ్ పెద్ది సైదులును సోమవారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలవాలు, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పారేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ రమాదేవి, రామకృష్ణ, ఉపాధ్యాయులు నారాయణమ్మ, సత్యనారాయణ,



కవిత, శ్రీనివాస్, గుర్వయ్య, శ్రీనివాస రావు, రాజశేఖర్, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

# పి ఆర్ టి యూ క్యాలెండర్ ఆవిష్కరణ

నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 05 ( నిజం చెపుతాం)పి ఆర్ టి యు కాలమని ఉపాధ్యాయులకు దిక్సూచి నారాయణపేట జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజపూర్ ఆవరణలో నారాయణపేట జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ గారు 2026 పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు క్యాలెండర్ ఒక కాలమాని కాదు ఉపాధ్యాయులకు దిక్సూచి అన్నారు. ఈరోజు ఉపాధ్యాయులకు ఉన్న అన్ని సౌకర్యాలు పిఆర్టియు ద్వారానే సాధ్యమయ్యాయని అన్నారు. రాబోవు కాలంలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పిఆర్టియు రాష్ట్ర నాయకత్వం పరిష్కారం కోసము పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నారాయణపేట మండల ప్రధాన కార్యదర్శి మొల్గాన్ జనార్ధన్




జిల్లా ఉపాధ్యక్షురాలు శిరీష, రాష్ట్ర కార్యదర్శి శశిరేఖ పి ఆర్ టి యు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటప్ప ఉపాధ్యాయులు మధుసూదన్ రావు నిర్మల శ్రీదేవి విజయలక్ష్మి రజిత తదితరులు పాల్గొన్నారు

# నేటి దూడలే రేపటి పాడి పశువులు పాడి పశువుల పోషణ లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి మండల పశువైద్యులు డాక్టర్ నేతాజీ





సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 5 నిజం చెబుతాం నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూరు మండల పరిధి చేలిగిర గ్రామంలో సోమవారం నాడు నిర్వహించిన ఉచిత పశు వైద్యం శిబిరంలో మండల పశు వైద్యులు డాక్టర్ నేతాజీ పాల్గొని పాడి పశువుల పోషణ పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా గ్రామంలో పునరుత్పత్తికి యోగ్యమైన పశువులను గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి తగిన మందులను అందజేయడం జరిగిందని అన్నారు మరియు దూడలకు నట్టల నివారణ మందులను వేయడం జరిగింది అలాగే గ్రామంలో ఉన్న పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయడం అలాగే ఎదకు వచ్చిన పశువులకు గర్భాధారణ టీకాలు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సి హెచ్ శ్రీశైలం మండల పశువైద్య అధికారి డాక్టర్ నేతాజీ గోపాలమిత్ర సూపర్వైజర్ ఏ తుక్కారెడ్డి గోపాలమిత్రలు పి సంతోష్ కుమార్ నారాయణ ఏ సాయిలు జి నాగ్ గౌండ గ్రామ పాడి రైతులు పెద్దలు పాల్గొన్నారు

# నర్సరీ పనులను ప్రారంభించిన సర్పంచ్. రమేష్ నాయక్. డిప్యూటీ సర్పంచ్ కొండల్

ఊర్కొండ జనవరి 5 నిజం చెపుతాంఊర్కొండ: మండల పరిధిలోని గుండ్లగుంటపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం నర్సరీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన మట్టి, నాణ్యత కలిగిన విత్తనాలను కొనుగోలు చేసి నాటాలని హరితహారంలో లక్ష్యానికి అనుగుణంగా మొక్కల పెంపుదల చేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాలు త్యాగాలతో నిండిన సిపిఐది వందేళ్ల చరిత్ర



**- ఖమ్మం నగరంలో ఐదులక్షల గొంతుకలు రణన్నినాదం**
**- 18న ఖమ్మంలో చారిత్రాత్మక సభ**
**- కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్ధేశం వందేళ్ల ముగింపు ఉత్సావాలు**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**
**- మూడోరోజు లక్ష్మదేవిపల్లి మండలంలో ఉత్సాహంగా ప్రచారజాతా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ లక్ష్మదేవిపల్లి జనవరి 5( నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మదేవి పల్లి జనవరి 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతాల ముగింపుసభ ఐదు లక్షల గొంతుకలు రణన్నినాదమని, భవిష్యత్తు ప్రజా పోరాటాలకు ఖమ్మం సభ ప్రేరణగా నిలవబోతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. ఖమ్మం వహిరంగ సభ విజయంతంకోసం సిపిఐ జిల్లా సమితి చేపట్టిన ప్రచారజా జాతా మూడోరోజైన సోమవారం లక్ష్మదేవిపల్లి మండలంలో జరిగింది. మండలంలోని అనిశెట్టిపల్లి, సీతారాంపురం గ్రామ సెంటర్లలో జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడారు. వందేళ్ల కమ్యూనిస్టు చరిత్రను కేవలం జ్ఞాపకంగా కాకుండా భవిష్యత్ పోరాటాలకు పునాది చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ శతాబ్ద కాల చరిత్ర ప్రజల కోసం చేసిన త్యాగాలు, పోరాటాలతో నిండి ఉందని ఆయన అన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న అసమానతలు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. జనవరి 18న జరిగే బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రజలు దండుగా కదలిరావాలని ఆయన కోరారు. ఈ సభ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవబోతోందని అన్నారు. ప్రచారజాతలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, చంద్రగిరి శ్రీనివాసరావు, ఫహీయం, దీటి లక్ష్మపతి, అజిత్, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, బిబి, సపావట్ రవి, జలీల్ పాషా, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ వద్దు.చేతి సంచులు ముద్దు

**- గ్రామ సర్పంచి సుజాత, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ జి కనక లక్ష్మ,సైట్రరీ సుజాత**

తిరుమలాయపాలెం జనవరి 5 నిజం చెబుతాం న్యూస్,, తిరుమలాయపాలెం గ్రామంలో ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్లాస్టిక్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం, భవిష్యత్తు కాపాడుకుందాం, ప్లాస్టిక్ వద్దు ప్రకృతి ముద్దు, నా చేతిలో సంచి ప్రకృతి భవిష్యత్తు , చెట్లు పెంచండి ఆరోగ్యంగా జీవించండి , ప్లాస్టిక్ కాదు జీవితం కావాలి , మీ వాహనంలో ఎల్లప్పుడూ రెండు క్లాత్ బ్యాగ్స్. స్టీల్ వాటర్ బాటిల్, గ్లాసులను తీస్కుళ్లండి, ప్లాస్టిక్ లేకుంటే కాలుష్యం ఉండదు, చెట్లు నాటుదాం ఆరోగ్యంగా ఉందాం అనే స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తిరుమలాయపాలెం లో శ్రమదానం నిర్వహించి హాస్పిటల్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కల్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు , గ్రామ సర్పంచి సుజాత , ఉప సర్పంచ్ శ్రీనివాస్ ,వార్డు మెంబర్లు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్లు జి కనకలక్ష్మ సిబ్బంది, సైట్రరీ సుజాత పాల్గొన్నారు. సర్పంచ్ ధరావత్ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుంటు , సమాజం పట్ల మంచి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు
మా గ్రామంలో శీతాకాల శిబిరం నిర్వహించడం మాకు ఆనందంగా ఉందని విద్యార్థులు మంచి మార్కులతో పరీక్షలు పాస్ కావాలని కోరారు . ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్యామలాదేవి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని, సమాజం పట్ల సేవాభావం అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి




చెట్లను పెంచాలని పిలుపు ఇచ్చారు. ఎన్ఎస్ఎస్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి మాట్లాడుతూ , తల్లి గర్భంలో శిశువు 9 నెలలు మాత్రమే ప్రాణంతో ఉంటుందని ,మనిషిని 90 సంవత్సరాలు ప్రాణంతో ఉంచేది చెట్లు ఇచ్చే ఆక్సిజన్ అని , కాబట్టి చెట్లను ప్రతి ఒక్కరు పెంచాలని, పచ్చని ప్రకృతి అందరికీ ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు .భోజనం కార్యక్రమం అనంతరం క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు . కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ కనక లక్ష్మ విద్యార్థులతో క్యాన్సర్ రాకుండా కుటుంబ పరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు . విద్యార్థులు పౌష్టికాహారం తీసుకొని మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. మహిళల ఆరోగ్య విషయాలను తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో అవగాహన లేకుండా ఇచ్చే ఆహారపు అలవాట్లు చూడవద్దని, నిజంగా మీ శరీరం ఏం చెప్తుందో అది గమనించాలని తెలియజేశారు. ఫోన్ లో అనవసరమైన చెత్త విషయాలను చూడవద్దని వివరించారు. సెల్ ఫోన్ చూడడానికి కూడా కొంత చిన్న సమయం కేటాయించుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్ శ్రీమతి శ్రీదేవి మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సారపాకలో భారీ గంజాయి పట్టివేత

**- అతివేగమే గుట్టు విప్పింది ఉ ఒకరు అరెస్ట్, మరోకరు పరారీ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బూర్గంపాడు జనవరి 5 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక సెంటర్ వద్ద గంజాయి అక్రమ రవాణా గుట్టు రట్టయింది. ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంతో సుమారు 18 నుండి 20 కేజీల గంజాయి బయటపడింది.

భద్రాచలం వైపు నుండి గంజాయిని తరలిస్తూ ద్విచక్ర వాహనం అతివేగంగా వెళ్లడం వల్ల అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో మూడు బ్యాగుల్లో ఉన్న సుమారు 18 కేజీల గంజాయి, అలాగే విడిగా రెండు కేజీల గంజాయి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరు వ్యక్తుల్లో ఒకరిని అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. బూర్గంపాడు పోలీస్ స్టేషన్ బీ నిందితుని విచారించిన తర్వాత నిందితుడు తెలిపిన వివరాల ప్రకారం మీడియా సమావేశంలో ఎస్సై మేడే ప్రసాద్ మాట్లాడుతూ




సీలేరు వైపు నుండి జగ్గయ్యపేట వైపు స్కూటీపై అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని సారపాక సెంటర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు 15 కేజీల గంజాయి (అంచనా విలువ రూ.7,65,000/-) ను స్వాధీనం చేసుకున్నారు.

మధ్యాహ్న సమయంలో పోలీసులు స్కూటీని ఆపేందుకు ప్రయత్నించగా, పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో స్కూటీ అదుపుతప్పి పడిపోయింది. స్కూటీ వెనుక కూర్చున్న గూటి నాగరాజు అనే వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు.

అయితే స్కూటీ నడిపిస్తున్న కన్నెగంటి ఈశ్వర్ గోపీనాథ్ (జగ్గయ్యపేట మండలం) ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, తాము ఇద్దరూ కలిసి గంజాయిని జగ్గయ్యపేటకు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# మామూళ్ల మత్తులో అటవీ అధికారులు

**- ఇసుక మాఫియాకు అండగా ఉంటారా?(**
**- జలపాతాలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా**
**- ఇసుక మాఫియాకు అండగా ఉన్న అధికారులను వదిలిపెట్టం**
**- వందలాది గిరిజనులతో ఎఫ్ డి ఓ కార్యాలయాన్ని దిగ్బంధిస్తాం**
**- అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మణుగూరు జనవరి 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు ఏరియాలో అటవీశాఖ అధికారుల ఆగడాలకు అడ్డులేకుండా పోతోందని.. అటవీ భూములను అక్రమంగా అమ్ముకుంటున్నారని...వన్యప్రాణులకు రక్షణ కల్పించాల్సిన అధికారులు కాసుల కక్కుర్తికి అడవులను ధ్వంసం చేస్తున్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు. సోమవారం మణుగూరులోని రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఆమె మాట్లాడారు.ఇసుక అక్రమార్కుల కోసం అడవిని అమ్మేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమన్నారు.మండలంలోని గనిబోయిన గుంపులో అటవీ భూమికి అక్రమంగా పట్టాలు ఎలా సృష్టించారో అటవీశాఖ అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అటవీ భూముల అమ్మకాల వెనుక ఎంతటి వారున్న..వారి వెనుక ఎంతమంది అధికారుల హస్తం ఉందో అన్నీ బయటకు వస్తాయన్నారు. అటవీ భూములకు దొంగ పట్టాలు పుట్టించిన వారితో పాటు ఇందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని అటవీ భూములను వెంటనే ప్రభుత్వశీ స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇసుక లారీల వల్ల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న యుద్ధప్రాతిపదికన ఇసుక లారీల కోసం సహజ సిద్ధమైన అడవిని నరికి చెక్ పోస్టు ఏర్పాటు చేసి లారీల దగ్గర డబ్బులు వసూళ్లు చేసిన ఫారెస్ట్ అధికారులపై అటవీ సెక్షన్ల క్రింద వారిని శిక్షంచాలని సరోజ డిమాండ్ చేశారు. అనుమతులు ఉన్నాయంటూ స్థానిక అధికారులు మామూళ్ల మత్తులో అడవిని నాశనం చేశారని ఆరోపించారు. అడవిని కాపాడాల్సిన అటవీ రక్షణ అధికారులు అడవినే భక్షస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక ర్యాంపులకు అనుమతులున్నాయని చెప్పిన అధికారులు ఆ తరువాత జలపాతాలకు దారి అంటూ గేట్లు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆమె ఆరోపించారు.నరికిన చెట్లకు, నిర్మించిన రోడ్లకు సంబంధించిన అన్ని అనుమతులను ప్రజల ముందుంచాలని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర అటవీ ఉన్నతాధికారులను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని పూనెం సరోజ స్పష్టం చేశారు. గనిబోయిన గుంపులోని బడా బాబులకు ధారాదత్తం చేసిన అటవీ భూమిని నిరుపేద గిరిజనులకు పంచాలన్నారు.ఇసుక కాంట్రాక్టర్ల దగ్గర తీసుకున్న ముడుపుల వ్యవహారం బయటకు వస్తుందని అటవీశాఖ అధికారులు జలపాతాలకు దారి అని బోర్డు పెట్టి గేట్లను ఏర్పాటు చేసి..అక్రమాన్ని సక్రమం చేసేశీదుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు.సమస్యను వెంటనే పరిష్కరించకపోతే వందలాదిగా గిరిజనులతో మణుగూరు ఎఫ్డీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సరోజ హెచ్చరించారు. సమావేశంలో సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి. షబానా,రెడ్డిబోయిన రేణుక, సౌజన్య డాకూరి,తదితరులు పాల్గొన్నారు.

# రక్తపాతానికి మారుపేరు సిపిఎం

**- విలువలు కలిగిన నేతలకు సీపీఎంలో స్థానం లేదు**
**- రక్తం పారే ప్రాంతంలో నీళ్లు పారిస్తున్న అపరభగీరథుడు భట్టి విక్రమార్క**
**- హత్యా రాజకీయాలకు కేంద్రంగా సీపీఎం**
**- విలేకర్ల సమావేశంలో పాల్గొన్నా ఐదు మండలాల అధ్యక్షులు**



బోనకల్,జవనరి 05,నిజం చెపుతాం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై సిపిఎం పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు,స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, చింతకాని మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,ముదిగొండ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,ఏర్రుపాలెం మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం ముఠా రాజకీయాలు నచ్చకనే దూరం పెట్టిన ప్రజలు సామినేని హత్యలో సూత్రధారులు,పాత్రధారులు ఎంతో కాలం దాక్కోలేరన్నారు,ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో హత్యా రాజకీయాలను ప్రేరేపించి రక్తపాతాన్ని సృష్టించేది సీపీఎం నేతలేన్నారు,రక్తపాతానికి మారుపేరు సీపీఎం అని, మిమ్ములను మీరే చంపుకొని,మీ కార్యకర్తలను మీరే కేసుల్లో ఇరికించి దశాబ్దాల పాటు రాజకీయం పబ్బం గడుపుకునే సంస్కృతి సీపీఎం నేతలదని వారన్నారు,ఈ తరహా రాజకీయాలతో జిల్లా ప్రజలు, మీ పార్టీ కేడర్ విసిగి వేసారి మిమ్ములను ఛీ కొట్టి మూలన కూర్చోబెట్టారని, ఇదే తరహాలో మీరు హత్యా,కుట్ర రాజకీయాలకు పాల్పడితే ప్రస్తుతం పిడ్డిడు గ్రామాల్లో ఉన్న ఈ కొద్దీ బలం కూడా కనుమరుగు అవుతుంది తస్మాత్ జాగ్రత్తన్నారు,ఈ తరహా రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమన్నారు,సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్ తన స్వగ్రామమైన బోనకల్లు మండలం నారాయణపురంలోనే పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించుకోలేకపోయారని ఇదొక్క ఉదాహరణ చాలు మధిర నియోజకవర్గంలో మీకున్న ప్రజాదరణ ఎలాంటిదో తెలిసిపోతుందన్నారు.పాతర్లపాడుకు చెందిన సామినేని రామారావుగారు ఓ మంచి నేత శాంతి కాముకుడు. మీ దుర్మార్గపు హత్యా రాజకీయాలు భరించలేక సామినేని రామారావుగారు, మీ నుంచి చాలా దూరంగా ఉన్నారన్న సంగతి నియోజకవర్గ ప్రజలకు, మీ పార్టీ కేడర్ కు స్పష్టంగా తెలుసు. మీ పార్టీలో విలువలు కలిగిన నేతలు మీ సెటిల్మెంట్, కిరాయి, హత్య రాజకీయాలు నచ్చక దూరంగా వెళ్లిపోయిన సంగతి నియోజకవర్గమంతా తెలుసనని అన్నారు.సీపీఎం అంటే హత్యారాజకీయాలకు రక్తపాతానికి మారుపేరుగా మారింది. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో హింసాత్మక ఘట నలనే ప్రేరేపిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతూ.. ఆర్థిక దోపిడీకి సీపీఎం నాయకులు కేంద్రంగా మారారు. సీపీఎం అంటేనే మాఫియా ముఠాలా చెలరేగిపోతున్నారు. ఆర్థిక సాధికరత సాధించేలా ప్రణాలికలు అమలు చేసిన దార్శనిక నాయకత్వం భట్టి విక్రమార్కదన్నారు.ప్రతి పొలానికి నీళ్లు అందితే.. ఏడాదంతా వ్యవసాయం నడిస్తే..పగలు,ప్రతీకారాలు, గొడవలు,ఘర్షణ లేని వాతావర ణం ఏర్పడి ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని దార్శనికంగా ఆలోచన చేసి నదులు, ఏరులుపై ఆనకట్టలు కట్టిన అభినవ కాటన్ మన భట్టి విక్రమార్క అని అన్నారు,సుమారు 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో చిన్న పోలీసు కేసు కూడా నమోదు కాని,మచ్చలేని విలువలు కలిగిన రాజకీయ జీవితం భట్టి విక్రమార్కదనీ పత్రికా సమావేశంలో తెలియజేశారు.ఈ సమావేశంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కోప్పుల గోవిందరావు,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు,ఎర్రుపాలెం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి,కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,తూటికుంట్ల సర్పంచ్ తుల్లూరి లక్ష్మనరసయ్య,రావినూతల సర్పంచ్ భూక్యా భద్రు నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జమాలుద్దీన్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ 53వ జయంతి వేడుకలు

**- అన్నదానం నిర్వహించిన మిత్రులు**




భద్రాచలం జనవరి 05(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల సహజ సౌందర్యాన్ని తన కెమెరాలో బంధించి, ప్రపంచానికి పరిచయం చేసిన అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ 53వ జయంతి సందర్భంగా ఆయన మిత్రులు భద్రాచలంలోని స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో కొనసాగుతున్న "వీల్స్ ఆన్ ఫ్రీ మీల్సు సేవా కార్యక్రమంలో భాగంగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని వీరి సహాయ సహకారాలతో ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా వందలాది నిరుపేదలు, ప్రయాణికులు భోజనం స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మిత్రులు జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ నాయక్ భూక్యా, కొప్పుల మురళి మాట్లాడుతూతమ మిత్రుడు క్లాసిక్ షరీఫ్ అకాలమృతి చెందడం తమకు తీరని లోటుగా మారిందని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. షరీఫ్ జీవితం కళకే కాదు, మానవ సేవకూ అంకితమైందని గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుండేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు కమల రాజశేఖర్, కార్యదర్శి సిద్ధారెడ్డి, క్లబ్ సభ్యులు భీమవరపు వెంకట్ రెడ్డి, బాలానర్స రెడ్డి, డా. కృష్ణ ప్రసాద్, జిందా, మమతా, సంతోష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదవి విరమణ పొందిన విజయ్ కుమార్ కి సన్మానం..



భద్రాచలం జనవరి 5 (నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గత38సంవత్సరాలనుండిఆయుష్ శాఖలో ఉద్యోగం చేస్తున్న బొడ్డు విజయ్ కుమార్,భద్రాచలం ప్రభుత్వ యునాని వైద్యశాల లో ఏంఎన్ ఓ గా సోమవారం పదవి విరమణ పొందారు.ఈసందర్భంగా ఆసుపత్రి సిబ్బంది విజయ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. పదవి విరమణ పొందిన తరువాతకుటుంబసభ్యులతో సంతోషం గా గడపాలని డాక్టర్ లు కోరారు. ఈ కార్యక్రమం లో డా. వెంకటేశ్వర్లు, డా. లావణ్య, డా. ఉషారాణి, డా. వెన్నెల, ఫార్మాసిస్ట్ వీరయ్య, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మహేష్ గౌడ్, కొత్తగూడెంపెన్షనర్స్అసోసియేషన్అధ్యక్షులు పాపయ్య, యోగ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఓట్ చోరీ..

**- సొంత ఇల్లు లేదు.. కిరాయి దారులు కాదు..**
**- ఒక్క 14 వ వార్డు లోనే 100 ఓట్ల గల్లంతు..**



షాద్ నగర్ జనవరి 5 (నిజం చెపుతాం)బీవార్డులో సొంత ఇల్లు లేదు.. అక్కడ కిరాయదారులు కూడా కాదు.. అయినా అక్కడ వంద దాకా దొంగ ఓట్లు జాబితాలో పుట్టుకొచ్చాయి.. ఇది ఎలా సాధ్యం.. అని ప్రశ్నిస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు.. ప్రశ్నించడమే కాదు పురపాలిక మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ కౌన్సిలర్ లు బచ్చలి నరసింహ, జిటి శ్రీనివాస్ తదితరులు ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ సునీతకు సోమవారం ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు ప్రకారం 14వ వార్డులో 21-81,22-127, 22-127/1, 22-193, 22-95- ఇంటి నెంబర్లలో సుమారు 919 ఓట్లు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓటర్ల పేర్లను వారు ఇక్కడ లేకపోయినా చేర్చారని వెల్లడించారు. దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దొంగ ఓట్లుగా గుర్తించిన ఓట్ల జాబితాను కమిషనర్ ముందు ఉంచారు. దీనిపై కమీషనర్ సునిత స్పందిస్తూ ఈ వ్యవహారం పై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకుంటామని, దొంగ ఓట్లను జాబితా నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు. పురపాలిక అధికారులు సకాలంలో స్పందించకుంటే దీనిపై పోరాటం చేస్తామని నాయకుల హెచ్చరించారు. గతంలో ఆర్డీవో అధికారికి ఇచ్చిన ఫిర్యాదు పత్రాన్ని కూడా మీడియాకు విడుదల చేశారు..

# బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 5 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీలోని సుందరయ్యనగర్ బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్లో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులు పిల్లలకు బలవర్ధకమైన ఆహారం ఎలా అందించాలనే అంశాలపై జరిగిన కార్యక్రమంలో రకరకాల వంటకాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. చిన్నారుల తల్లులకు బలవర్ధకమైన పిండి వంటలు తయారు విధానంపై అవగాహన కల్పించి వాటి వల్ల అందే విటమిన్లు, మినరల్లు వివరించారు. తయారీ విధానం చెప్పి వాటిని చిన్నారులకు విక్రయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాంబాబు, రమ, గ్రీష్మ,



ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నం గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుండాల ఎంపిటిసి

భద్రాచలం జనవరి 05(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గుండాల ఎంపిటిసిగొంగడివెంకటరామిరెడ్డి.పురుషోత్తపట్నం గ్రామంలో సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీలు - 2026 లో భాగంగా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం అమలు 05-012026 న ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, శాస్త్రీయ విధానములో, ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలను, అమలు చేసి గ్రామాలను, చెత్త కుప్పలు లేని గ్రామాలుగా తయారు చేయుటకు గాను ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అంతేకాకుండా గతంలో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకంను ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వారు, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (వీబీ జి రామ్ జి ) గా పేరు మార్చడం జరిగిందని, అలాగే గతంలో 100 రోజుల పని దినాలు ఉంటే ప్రస్తుతం దానిని వారు 125 పని దినాలుగా మార్చడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పురుషోత్తపట్నంలో 120 జాబ్



కార్డ్స్ ఉన్నాయి, ఇంకా ఎవరికైనా కొత్తగా కావాలంటే అప్లికేషన్ పెట్టుకుంటే మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న కొన్ని సమస్యలను పంతాడి అంజి గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి తద్వారా ప్రజాప్రతినిధులకు వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ సుబ్బయ్య, గార్లపాటి శ్రీనివాస్, విబి జి రామ్ జి అధికారి, సచివాలయ ఉద్యోగులు, మెడికల్ ఉద్యోగులు, మరియు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు , మరియు గ్రామస్తులు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఎన్నికలు బహిష్కరణ చేస్తాం

**-యువజన విభాగం అధ్యక్షులు జెర్కొని రాజు**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ జనవరి 5 (నిజం చెపుతాం):- ఓటర్ లిస్ట్ సరి చేయకుంటే రానున్న మున్సిపల్ ఎన్నికలు బహిష్కరణ చేస్తాం అని దీ=హా పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు జెర్కొని రాజు అన్నారు మున్సిపాలిటీ లోని వివిధ వార్డులలో ఓటర్ల మార్పు చేర్పులు జరిగిన తప్పిద్దాలు సరిచేయాలనీ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన దీ=హా పార్టీ నాయకులు.




# జిల్లా కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చిలుక మధుసూదన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, జనవరి 5 (నిజం చెపుతాం)-: గౌరవ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ పి,నారాయణ రెడ్డి గారిని సోమవారం మధ్యాహ్నం కొంగర కలాన్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి..



# మైనార్టీల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వాక్ అలీ**
**శేర్లింగంపల్లి జనవరి 5 సోమవారం**



( నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం రెండు కీలక ప థకాలను పునఃప్రారంభించిందని టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అష్వాక్ అలీ గారు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించారు:ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన: వితంతువులు, విడాకులు పొందిన మహిళలు మరియు అవివాహిత మహిళలు తమ సొంత వ్యాపారం ప్రారంభించుకోవడానికి రూ. 50,000/- ఆర్థిక సహాయం.మోపెడ్ వాహనాల పంపిణీ: ఫకీర్ మరియు దూదేకుల వర్గాల వారికి జీవనోపాధి కోసం మోపెడ్ వాహనం కొనుగోలుకు రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) రాయితీ.ముఖ్య గమనిక: అర్హులైన వారందరూ ఈ నెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఆన్‌లైన్ ( ఆన్లైన్) లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. తక్కువ సమయంలోనే ఈ అవకాశం ముగుస్తుంది కావున మైనార్టీ సోదరీసోదరులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో అశ్వాక్ అలీ తో పాటు పోతుగల్ గ్రామ సర్పంచ్ పామెన నర్సింలు, శ్రీనివాస్ ముదిరాజ్, రాజు గౌడ్, జకిర్ షరీఫ్, వసీం అహ్మద్, రవీందర్ నాయక్, అసిఫ్ అలి, పి.యాదయ్య మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# క్షణాల్లో స్పందించిన పోలీసులు.. ఏటీఎం దొంగ అరెస్ట్..



శేరిలింగంపల్లి, జనవరి 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - డయల్ఉ100కు అందిన సమాచారంపై క్షణాల్లో స్పందించిన మియాపూర్ పోలీసులు, ఏటీఎం దొంగతనానికి పాల్పడుతున్న నిందితుడిని సంఘటనా స్థలంలోనే అదుపులోకి తీసుకొని అప్రమత్తతను చాటుకున్నారు. మాదాపూర్ జోన్ లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్‌పేట్ ప్రాంతం, మార్థండనగర్‌లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం వద్ద 04.01.2026 రాత్రి సమయంలో దొంగతనం జరుగుతోందని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని. సంఘటనా స్థలంలో చేపట్టిన ప్రాథమిక విచారణలో నిందితుడిని వి. కాటమయ్య (24)ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు అనంతపురం జిల్లా అక్కంపల్లి మండలం జార్జ్‌పేట్ గ్రామం వాసిగా గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. లిపోలీసుల చాకచక్యంతో ఏటీఎం వద్ద పెద్ద నష్టం తప్పినట్లు మియాపూర్ ఏసీపీ సీహెచ్ వై శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా డయల్ఉ100కు వచ్చే ప్రతి సమాచారంపై తక్షణ చర్యలు తీసుకుంటామని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మియాపూర్ పోలీసులు ప్రజలను కోరారు. మీ భద్రతే, మా బాధ్యత ! సైబరాబాద్ పోలీస్.

# మస్జిద్ బండాలో బీఆర్ఎస్‌కు యువత భారీగా చేరిక

**(యువత గుండె చప్పుడు ఉ బీఆర్ఎస్ భవిష్యత్ దిశ!(**





శేరిలింగంపల్లి, జనవరి 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం, మస్జిద్ బండా ప్రాంతం నుంచి భారీ సంఖ్యలో యువత బీఆర్ఎస్ పార్టీకి చేరిక కావడం రాజకీయంగా కీలక పరిణామం. మసీదబండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన యువతకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ చేరికలకు షేక్ జహీర్, జాకిర్, జమ్మూ, నయీమ్ నాయకత్వం వహించగా, వారితో పాటు మస్జిద్బండ ప్రాంతానికి చెందిన అనేక మంది చైతన్యవంతమైన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ ( (యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం అన్నీ బీఆర్ఎస్ పార్టీలోనే సాధ్యమని నమ్మి యువత ముందుకు రావడం((అభినందనీయం అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ యువతకు అవకాశాలు కల్పించిన పార్టీ అని, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకత్వం కేసీఆర్ఉకేటీఆర్‌లదే అని స్పష్టం చేశారు.( కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్న ఈ సమయంలో, అభివృద్ధి, సంక్షమం, గౌరవంతో కూడిన రాజకీయాల కోసం యువత బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతుండటం ప్రజాభిప్రాయానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ భారీ చేరికలతో మస్జిద్ బండాలో బీఆర్ఎస్ బలం మరింత పెరిగింది. యువత శక్తి బీఆర్ఎస్‌తో ఉందని మరోసారి స్పష్టమైంది. యువతతో ప్రజలతో అభివృద్ధితో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లిలో మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుంది. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, సురేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, ఆర్.జమ్మయ్య, సాయి నందన్ ముదిరాజ్, వాకిటి శంకర్, శ్రీశైలం యాదవ్, సజ్జు, బషీర్, షేఖ్ అస్లాం, షేఖ్ అక్బర్, షఫీక్, రెహాన్, అబ్దుల్, అఫ్సర్, నైన్, సల్మాన్, ఖాలిద్, మొహమ్మద్, అక్రమ్, సల్మాన్, షేక్ యూనుస్, అనిల్ యాదవ్,రాకేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, సతీష్, నవీన్ గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో యువకులు, తదితరులు పార్టీలో చేరారు.

# ఆయుర్వేద పరంపర సదస్సు విజయవంతం

**- దైద వెంకన్నకు సర్టిఫికేట్ ప్రదానం**



మహబూబాబాద్, 05, జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)హైదరాబాద్ అజీజ్‌నగర్‌లోని మౌలికా వనంలో ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఔషధ మొక్కల విజ్ఞాన అవగాహన సదస్సులోమహబూబాబాద్ పట్టణానికి చెందిన హరిత మిత్ర అవార్డు గ్రహీత, ప్రకృతి ప్రేమికుడు, ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్నకుఆయుర్వేద పరంపర మూలికా సర్టిఫికేట్ను నిర్వాహకులు ఘనంగా అందజేశారు ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూౌఈ కార్యక్రమాన్ని తెలంగాణ మెడిషినల్ ప్లాంట్స్ బోర్డు, తెలంగాణ రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డు, ఆయుర్వేద పరంపర మూలికా మహాసంఘం, తెలంగాణ చాప్టర్ ఆయుష్ యునాని మెడికల్ ఆఫీసర్స్ వింగ్, అల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారని తెలిపారు ఈ సదస్సులో సుమారు 700 రకాల ఔషధ మొక్కలపై సమగ్ర అవగాహన కల్పించారని చెప్పారు ప్రస్తుత జీవన విధానానికి అనుగుణంగా మనం మారాల్సిన అవసరం ఉందని,రాబోయే తరాలకు ఇంగ్లీష్ మెడిసిన్‌కు పరిమితంగా కాకుండా ఔషధ మొక్కల ప్రత్యేకతను వివరించి వాటిని వినియోగించే విధానంపై పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత మన అందరిదని ఆయన పేర్కొన్నారు రానున్న రోజుల్లో ప్రజల ఆరోగ్యం మెరుగ్గా ఉండేలా తన వంతు కృషి చేస్తానని,ఇలాంటి ఔషధ మొక్కల సదస్సులకు హాజరై మరిన్ని మొక్కల గురించి తెలుసుకుని సమాజానికి సేవ చేస్తానని వెంకన్న అన్నారు ఈ కార్యక్రమంలోసంఘం అధ్యక్ష, కార్యదర్శులు సింహచలం, లక్ష్మణస్వామి, ఆచార్య పసుల, డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆయుర్వేద వైద్యులు, ప్రొఫెసర్లు, ప్రకృతి ప్రేమికులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్లపటేల్ గూడ నూతన పాలకవర్గం మీటింగ్

**-సర్పంచ్ కాలే గణేష్ అధ్యక్షతన జరిగింది.**



ఇబ్రహీంపట్నం, జనవరి 5 (నిజం చెపుతాం)–: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని చర్లపటేల్ గూడ గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గం మీటింగ్ గ్రామ సర్పంచ్ కాలే గణేష్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మారెమోని మాధవి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. రెండు సంవత్సరాల నుంచి గ్రామ పంచాయతీ బాడీ లేక గ్రామ పంచాయతీలలో చాలా ఇబ్బందిగా మారాయి. కొన్ని సమస్యలపై చర్చించి వారం రోజులు అన్ని వార్డులలో తిరిగి గ్రామంలో ఉన్న సమస్యలన్నీ నోట్ చేసుకొని ఒక్కొక్కటిగా పరిష్కరిద్దామని. ముందుగా వీధి దీపాలు, తాగునీటి సమస్య, పైప్ లైన్ లీకేజీ, గేట్ వాల్ లీకేజీ, అండర్ డ్రైనేజీ, మరమ్మతులు ఒక్కొక్కటిగా పరిష్కరిద్దామని బుధవారం నుండి ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు రోజుకి ఒక వార్డు అన్ని వార్డులలో తిరిగి ఒక్కొక్క సమస్య పరిష్కారం చేయాలని పాలకవర్గం తీర్మా నం చేశారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న గ్రామపంచాయతీ దృష్టికి తేవాలని సర్పంచ్ కాలే గణేష్ మరియు పాలకవర్గం సభ్యులు కోరారు.

# కస్తూరిబా గాంధీ పాఠశాలలో షీ టీం - భరోసా అవగాహన కార్యక్రమం





మహబూబాబాద్,05,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్‌లో షీ టీం ఉ భరోసా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా షీ టీం ఎస్సై సునంద విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ, సోషల్ మీడియా ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని, చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దని, ఎలాంటి వేధింపులు ఎదురైనప్పటికీ భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు మహిళలు, బాలికల భద్రతే షీ టీం ప్రధాన లక్ష్యమని, ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుంచే వేధింపులు జరుగుతున్నాయని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు వేధింపుల ఫిర్యాదుల కోసం అత్యవసర నంబర్ 100, షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930లను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే టి –సేఫ్ యాప్ ద్వారా ప్రయాణ భద్రతను పెంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గుడ్ టచ్ ఉ బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, మహిళా ఉ బాలల రక్షణ చట్టాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జె. నీలిమ, అధ్యాపక సిబ్బంది, సుమారు 280 మంది విద్యార్థినీలు, షీ టీం సిబ్బంది మరియు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

# మిలినియర్ మైండ్ సెట్ అలవర్చుకోండి: కల్పన లా ఆఫ్ అట్రాక్షన్ కోచ్

సోమాజిగూడ, జనవరి 5(నిజం చెప్తాం): హైదరాబాద్ నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలో లో జరిగిన మిలినియర్ మైండ్ సెట్ లా అఫ్ అట్రాక్షన్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు ప్రముఖ లా అఫ్ అట్రాక్షన్ శిక్షకులు కల్పన గారు ఈ కార్యక్రమంలో మిలినియర్స్ ఎలా మారాలి? డబ్బుని ఎలా ఆకర్షించాలి? లా అఫ్ అట్రాక్షన్ అంటే ఏమిటి? మన జీవితంలో లా అఫ్ అట్రాక్షన్ ప్రాధాన్యత ఏమిటి? మన నిజ జీవితంలో ఈ విధంగా మన లక్ష్యలను సాధించుకోవాలి అనే అంశంపైన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కల్పన సభ అధ్యక్షత వహించగా ప్రముఖ సెలబ్రిటీ డాక్టర్ చిట్టో రాజేష్, దర్శకులు కాచిడి గోపాల్ రెడ్డి, నాయకులు విశ్వం ఉరుమల్ల అబ్దుల్ షుకుర్, ప్రముఖ యూట్యూబ్ నవీన్ పట్నాయక్, శింబు యూత్ లీడర్ తో పాటు 100 మంది ప్రముఖ వ్యాపారవేత్తలు, వృత్తి నిపుణులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కల్పన తెలిపారు. భవిష్యత్ లో కల్పన గారు నిర్వహించబోయే లా ఆఫ్ అట్రాక్షన్ తరగతులకు తెలంగాణ బిజినెస్ మెన్, వృత్తి నిపుణులు మరియు ఆశావహులు సంప్రదించవలసిన వివరాలు...కల్పన లా ఆఫ్ అట్రాక్షన్ కోచ్ తెలంగాణ రాష్ట్రం అబిడ్స్.

# పాలమూరు జిల్లాకు కొత్త రెవెన్యూ డివిజన్ ఇవ్వాలి

**- జడ్చర్లను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేయాలి... ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



జడ్చర్ల జనవరి 5, (నిజం చెపుతాం) 20 మండలాలున్న నాగర్ కర్నూల్ జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్లులి17 మండలాలు ఉన్న మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్కటే రెవెన్యూ డివిజన్ రెండు హైవేల కూడలిగా ఉన్న జడ్చర్లకు ఆర్టీసీ డిపో మంజూరు చేయాలి జడ్చర్ల రూరల్ మండలాన్ని కూడా ఏర్పాటు చేయాలినవాబుపేట లో కొల్లూరు ను కొత్త మండలం చేయాలిఅసెంబ్లీ జీరో అవర్ లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డ రెండు జాతీయ రహదారులకు కూడలి కేంద్రంగా ఉన్న జడ్చర్ల కు రెవెన్యూ డివిజన్, బస్ డిపోలను మంజూరు చేయాలని, కొల్లూరును కొత్త మండలంగా ప్రకటించాలని,జడ్చర్ల రూరల్ మండలం ఏర్పాటు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జడ్చర్ల ప్రాంతానికి అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు.. జడ్చర్ల నియోజకవర్గానికి అటు ఇటు గా ఉన్న కల్వకుర్తి, మహబూబ్ నగర్ లలో బస్ డిపోలు ఉన్నాయని, అయితే అన్ని వసతులు కలిగిన జడ్చర్లలో బస్ డిపోను కూడా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు. కాగా గతంలో బాలానగర్ మండలాన్ని బాలానగర్, రాజాపూర్ మండలాలుగా చేసారని, అలాగే మిడ్జిల్ మండలాన్ని మిడ్జిల్, ఊర్కొండ మండలాలుగా విభజించారని, అలాగే నవాబు పేట మండలంలో కొల్లూరు ను కూడా కొత్త మండలంగా చేయాలని, జడ్చర్ల రూరల్ మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేయాలని అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జడ్చర్లకు ఉన్న ఎమ్మెల్యేలు ఎవరూ అసెంబ్లీలో మాట్లాడనందున ఈ సమస్యలు పరిష్కారం కాలేదని,ఇప్పుడు తనకు అవకాశం రావడంతో తాను మాట్లాడుతున్నానని తన ప్రసంగానికి అడ్డుతగులుతున్న కొందరు సభ్యులకు సమాధానం ఇచ్చారు. అనిరుధ్ రెడ్డి చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నామని మంత్రి కొండా సురేఖ ప్రకటించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ ఆర్థిక సహాయం

**- హనుమాన్ రాథోడ్ నాయక్..**



మాడ్గుల జనవరి 05 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలే సాలయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్ నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర వెంకటయ్య, కామెళ్ళ బుచ్చయ్య, కూన సంజీవయ్య, కూన అనిల్, కిన్నెర లాలయ్య, కిన్నెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- సర్పంచ్ మూదేంటి రజిత దేవయ్య గౌడ్.**



మాడ్గుల జనవరి 05 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో నిరంతరాయంగా ప్రతి ఇంటిని కాంతులతో నింపేందుకు సోలార్ విద్యుత్తును ప్రతి ఇంటికి ఉచితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం హర్ష దాయకమని మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ మూదేంటి రజిత దేవయ్య గౌడ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని స్టార్ పవర్ ఎక్స్ సోలార్ ఎనర్జీ సంస్థ ప్రతినిధులు నిర్వహించే ఇంటింటి సర్వేను సర్పంచ్ రజిత దేవయ్య గౌడ్, మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, భారత్ అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి ల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాడ్గుల మండల కేంద్రాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. మండల కేంద్రంలో 943 ఇండ్లు ఉండగా గృహజ్యోతి పథకం కింద ఉ చితంగా కరెంటు పొందుతున్న ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్తును 1.20 వేల ఖర్చుతో ప్రభుత్వం భరించి ఉచితంగా ప్రతి ఇంటికి అమర్చి విద్యుత్ సమస్య తలెత్తకుండా చొరవ చూపడం అభినందనీయమని వారు అన్నారు. మండల కేంద్రంలోని ప్రతి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత సమస్యగా భావించి మన గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని వారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.

# రాఘవపట్నం గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం

**- డబల్ రోడ్డు, నూతన కరెంట్ స్థంభం పనులను పర్యవేక్షంచిన సర్పంచి కోరం రామ్మోహన్**



గోవిందరావుపేట ప్రతినిధిః గోవిందరావుపేట జనవరి 5 (నిజం చెపుతాం): రాఘవపట్నం గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కీలక పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచి కోరం రామ్మోహన్ డబల్ రోడ్డు నిర్మాణ పనులతో పాటు గ్రామ పంచాయతీ మలుపు వద్ద ఏర్పాటు చేస్తున్న నూతన కరెంట్ స్థంభం పనులను స్వయంగా పర్యవేక్షంచారు. గ్రామ అభివృద్ధికి అత్యంత అవసరమైన డబల్ రోడ్డు పనులు నాణ్యతతో, గడువు లోపు పూర్తయ్యేలా చూడాలని సర్పంచి సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. రోడ్డు పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని, వర్షాకాలంలో ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ మలుపు వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న కరెంట్ స్థంభం వల్ల అక్కడ తరచూ ఏర్పడుతున్న చీకటి సమస్య తొలగి, రాత్రి వేళల్లో ప్రమాదాలు తగ్గుతాయని సర్పంచి పేర్కొన్నారు. ప్రజల భద్రత, సౌకర్యం దృష్ట్యా ఈ కరెంట్ స్థంభం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కంటెం సూర్యనారాయణ, ప్రతి కంతం రవీంద్ర రాజు, గొంది మొగిలి, కందికట్ల దిలీప్ తదితరులు పాల్గొని పనులను పరిశీలించారు. గ్రామంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నందుకు సర్పంచి కోరం రామ్మోహన్‌కు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. గ్రామంలో రోడ్లు, విద్యుత్ సదుపాయాలు వంటి మౌలిక వసతులు మెరుగుపడితేనే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, అందుకే ప్రతి చిన్న పని కూడా ప్రత్యక్ష పర్యవేక్షణతో చేపడుతున్నామని సర్పంచి కోరం రామ్మోహన్ స్పష్టం చేశారు.

# కలెక్షన్ కింగ్‌లుగా రెండు క్వారీలు..

- పలుగుల, పుసుపల్లి, పేరుతోనే అధికారులు సైలెంట్.
- శాఖ పేరు మీద రోజుకు 30 వేలు,అందిస్తే చర్యలు ఎలా ఉంటాయి.
- ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలను లెక్కచేయని, టీజీఎండిసి, వసూళ్లకు సహకారం.
- అక్రమ వసూళ్లపై నిశ్శబ్దం ఎందుకు, సాండ్ పాలసీ ఎక్కడ.
- అదనపు వసూళ్లకు, చెక్ పెట్టకుంటే, ఖజానాకు గండి పడడం ఖాయం.







మహాదేవపూర్,జనవరి 5 (నిజం న్యూస్) జయశంకర్ జిల్లాలో అదనపు వసూళ్ల పేరుతో కలెక్షన్ కింగ్ లు గా చలామణి అవుతూ, లోడింగ్ పేరుతో లక్షల రూపాయలు ఇప్పటికే సొమ్ము చేసుకొని, అక్రమ వసూళ్లపై భూగర్భ జల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలను, తుంగలో తొక్కి, లోడింగ్ చార్జీల పేరుతో, పలుగుల ఎనిమిది పుసుపుపల్లి పార్ట్ 2 పేరుతో, నిర్వహించబడుతున్న ఈ రెండు ఇసుక క్వారీలకు, టీజీఎండిసి సిబ్బంది మరియు అధికారులు, కాసులకు కక్కుర్తి పడి, ప్రిన్సిపల్ సెక్రటరీ లాంటి అధికారి ఆదేశాలను సైతం లెక్కల్లోకి తీసుకోకుండా, 3500 వసూళ్లను తగ్గించి, 1500 నుండి 1600 రూపాయలు లోడింగ్ చార్జి పేరుతో, వసూళ్లకు సహకరించడం జరుగుతుంది. నవంబర్ 17, పలుగుల 8, డిసెంబర్ 3 పుసుక్ పల్లి పార్ట్ 2, ఈ రెండు క్వారీలు ప్రారంభం కావడం జరిగింది. నాటి నుండి నేటి వరకు, పలుగుల 8, 1904, పిసుక్ పల్లి పార్ట్2,2320, సోమవారం 2026 జనవరి నాటికి లారీల్లో ఇసుక నింపి రవాణా చేయడం జరిగింది, డిసెంబర్ 24 నాటికి ప్రతి లారీ కు 3000 రూపాయల చొప్పున అదురపు వసూళ్లు చేసి, 61 లక్షల రూపాయలు, ఉసుక్ పల్లి పార్ట్ 2, 53 లక్షల పైచిలుకు రూపాలను, అదనపు వసూళ్లతో పలుగుల ఎనిమిది సొమ్ము చేసుకోవడం జరిగింది. ఈ అక్రమ వసూళ్ల అంచనా ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలకు ముందు, ప్రస్తుతం ఐదు రోజులుగా 15 నుండి 1600 చొప్పున వసూళ్లను కొనసాగిస్తున్నాయి ఈ రెండు ఇసుక క్వారీలు.

### పలుగుల, పుసుపల్లి, పేరుతోనే అధికారులు సైలెంట్...

అదనపు వసూళ్లలో రారాజులుగా కొనసాగుతూ, పెద్ద మొత్తంలో లారీల్లో ఇసుక రవాణా, వేల రూపాయల లోడింగ్ చార్జీల పేరుతో అక్రమ వసూళ్లు, టీజీఎండిసి శాఖ, సిబ్బంది ఈ క్వారీలకు గుమస్తాలుగా మారి, గతంలో వసూళ్లు చేసి అందించిన దాఖలాలు కూడా లేకపోలేదు, కానీ ఈ రెండు ఇసుక క్వారీలపై టీజీఎండిసి అధికారులు, కన్నెత్తి చూడలేదు, లక్షల రూపాలు అదనపు వసూళ్లతో సొమ్ము తీసుకుంటున్న ఈ రెండు ఇసుక క్వారీల కాంట్రాక్టర్లు, టీజీఎండిసి సిబ్బంది నుండి మొదలుకొని, అధికారుల వరకు తమ గుప్పిట్లో పెట్టుకుని, సాక్షలు తెరపైకి తీసుకువచ్చిన, ఈ రెండు ఇసుక క్వారీలపై టీజీఎండిసి, వీటికి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం శాఖలో ఈ రెండు క్వారీల పేర్లు చెప్తే సిబ్బందితోపాటు అధికారులకు, అంతా అర్థం అయిపోయి సైలెంట్ కావడం జరుగుతుంది. ఈ రెండు ఇసుక క్వారీల్లో వాటి నుండి నేటి వరకు అక్రమ వసూళ్ల వ్యవహారంలో, ఈ రెండు ఇసుక క్వారీ కాంట్రాక్టర్లు, పాడింది పాట ఆడిందే ఆట,అనే లా పెద్ద మొత్తంలో వసూళ్ల పర్వాన్ని నీటికి కొనసాగించడం జరుగుతుంది.

### శాఖ పేరు మీద రోజుకు 30 వేలు,అందిస్తే చర్యలు ఎలా ఉంటాయి..

ప్రస్తుతం పలుగుల 8,సుపల్లి పార్ట్ 2 ఈ రెండు ఇసుక క్వారీలో అదనపు వస్తువుల వెనుక, అసలు దాగి ఉన్న రహస్యం నాటి నుండి నేటి వరకు, అధికారులు చర్యలు తీసుకోకుండా ఉండుటకు,ప్రధాన కారణం, 3500 అదనపు వసూళ్లు ఉన్నప్పుడు, ఒక్క లారీ కు 600 చొప్పున, టీజీఎండిసి కు కేటాయించడం జరుగుతుందని, ప్రస్తుతం 1500 నుండి 1600, లోడింగ్ పేరుతో వసూళ్లను తగ్గించడంతో, ప్రస్తుతం టీజీఎండిసి శాఖ పేరు మీద లారీకు 250 చొప్పున, రోజుకు 25 నుండి 30 వేల రూపాయలు, అందించడం జరగడంతో, భూగర్భ జల వనరుల శాఖ, ముఖ్య కార్యదర్శి శ్రీధర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా వసూళ్ల, సహకారానికి ప్రధాన కారణం రోజుకు 30,000 టీజీఎండిసికి ఇవ్వడం తో ఏ అధికారి ఆదేశాలు పాటించకపోవడం, అక్రమ వసూళ్లకు కొత్తరకంగా వివరాలు రచించడానికి టీజీఎండిసి సహకారానికి కూడా ఇదే కారణమని, చెప్పడం జరుగుతుంది.

### అక్రమ వసూళ్లపై నిశ్శబ్దం ఎందుకు, సాండ్ పాలసీ ఎక్కడ..

రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీ అమలులో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా, విజిలెన్స్ రెవెన్యూ పోలీస్ శాఖకు ఏర్పాటు చేసి ఇసుక రీచుల్లో ఎలాంటి అవకతవకలకు, పాల్పడకుండా చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ, సెయింట్ పాలసీ టీజీఎండిసి నిబంధనలకు లోబడి ఇసుక రవాణా కొరకు లారీలు డిడి మరియు బల్క్ రూపంలో వస్తున్నప్పటికీ, వారి వద్ద నుండి లోడింగ్ ,జెసిబి, బేబీ చార్జ్ పేరుతో, రోజుకో కొత్త నాటకాన్ని సృష్టించి, వేల రూపాయలు అదనపు వసూలు చేయడం పై ప్రభుత్వం, స్పందించకపోవడం ఈ రెండు ఇసుక క్వారీలు, అక్రమ వసూళ్లలో దౌర్జన్యాలకు దిగడం, చివరికి భరించలేని లారీ యజమానుల సంఘం, భూగర్భ జల వనరుల శాఖకు, ఫిర్యాదు చేయడం, టీజీఎండిసి శాఖ పర్యవేక్షణలో, లోపం అక్రమ వసూళ్లలో, పరోక్ష హస్తం, నేటికీ చర్యలు తీసుకోకపోవడానికి కూడా ప్రధాన కారణమని, గమనించిన లారీ యజమానులు సంఘం, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ కు ఫిర్యాదు, వసూళ్లలో రేటు తగ్గించి, మరి వసూళ్లు కొనసాగించడం, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక పాలసీ, ఇక్కడ అమలవుతుందని ప్రశ్నిస్తున్నారు లారీ డ్రైవర్లు ప్రజానీకం, అదనపు వసూళ్లకు చెక్ పెట్టకుంటే, ఇసుక రవాణా నిలిపివేస్తామని డెడ్ లైన్ జారీ చేసిన లారీ యజమానుల సంఘం, ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం, ఒకవేళ ఇసుక రవాణా నిలిపివేస్తే, 1500 నుండి 3 వేల రూపాయల కాంట్రాక్టర్ అక్రమ వసూళ్ల కక్కుర్తి, టీజీఎండిసి పరోక్ష మద్దతు, వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండి పడడం ఖాయంగా కనబడుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మరియు భూగర్భ జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, టీజీఎండిసి పై అలాగే అక్రమ వసూళ్లు చేస్తున్న పలువుల 8 పుసుపల్లి పార్ట్ 2, పై తక్షణమే చర్యలకు ఆదేశించాల్సిన అవసరం ఉంది.

# మాంజా పంజా.. తస్మాత్ జాగ్రత్త

### - చైనా మంజా వాడితే కఠిన చర్యలు - సోదాలు చేపట్టిన పోలీసులు

జడ్చర్ల జనవరి 5, (నిజం చెపుతాం)నైలాన్ ఃచైనీస్ః మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలుచోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యవకు కారణం అవుతోంది. ఇది శోచనీయం. మనుషులు, జంతువులు, పక్షల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. ఆదివారం సాయంత్రం కుమ్మరివాడకు చెందిన వెల్డింగ్ బాలస్వామి బైకుపై ఇంటికి వెళ్తుండగా అకస్మాత్తుగా చైనా మాంజా అడ్డుగా వచ్చింది. రెప్పపాటున గమనించిన అతడు మాంజాదారం గొంతుకు అడ్డుపడకండా ఉండేందుకు ఎడమచేతిని అడ్డుగా ఉంచాడు. మాంజా అప్పటికే గొం తుకు కొద్దిగా గాయం చేసినా అడ్డుగా ఉన్నచేతి బొటనవేలుకు తీవ్ర గాయం చేసింది. బాధి తుడు సమీపంలోని ఆస్పత్రికి వెళ్లగా చేతి బొట నవేలుకు 8కుట్లు పడ్డాయి.. ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్స్ -చైర్తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర్ణం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది. మానవులకే కాదు, పక్షలు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగాకాకులు, గద్దలు, నష్టపోతున్నాయి. పిచ్చుకలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశు చుట్టుకుని వుల 366 గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్టి మాంజా అమ్మినా, వినియోగించినా చట్టవరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జడ్చర్ల పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. చైనీస్ మంజా అమ్మకాలపై నిషేదం ఉందని, అమ్మితే కఠినచర్యలు తప్పవనని సిఐ కమలాకర్ సూచనలు చేశారు, చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దన్నరు. చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలుతప్పనిసరి. గోడ అంచులు లేని మించదె పై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షంచాలి. రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయ కూడదు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరం. విస్తృతమైన బహిరంగ ప్రదేశాలు, మైదానాలను మాత్రమే గాలిపటాలు ఎగురవేయడానికి అనువైనవి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తద్వారా ప్రమాదలను కొంతవరకు నివారించవచ్చు. రోడ్డుపై వేలాడుతున్న గాలిపటాల దారాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. తెగిపోయిన గాలిపటాల దారాలను రోడ్లు, చెట్లపై కనిపిస్తే సురక్షతంగా సేకరించి జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి. చెట్లుపై లేదా విద్యుత్ లీగలపై చిక్కుకున్న దారాలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు. వాహనదారులు గాలిపటాల సీజన్లో మితవేగంతో ప్రయాణించాలి. చిన్న పిల్లలను రోడ్లపై లేదా జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయడానికి అనుమతించకూడదు.. చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా చైనీస్ మాంజా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.



## అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ భూమి పూజ నిర్వహించిన సర్పంచ్

**- పున్నం చందర్**



గూడూరు ప్రతినిధి జనవరి 05 నిజం చెబుతాం గూడూరు మండలం మర్రిమిట్ట గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ లో సాంక్షన్ అయినటువంటి అంగన్వాడి స్కూలు బిల్డింగ్ కు మర్రి మిట్ట గ్రామపంచాయతీ సర్పంచ్ గారైన బానోతు పున్నశీ చందర్ శ్రద్ధ తీసుకొని ఇట్టి బిల్డింగ్ కు ముగ్గు వేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ నీలిమ సూపర్వైజర్ కళావతి సీనియర్ అసిస్టెంట్ జయ కృష్ణ గ్రామ కార్యదర్శి గుగులోతు మధు ఉప సర్పంచ్ రవి, వార్డ్ మెంబర్లు గ్రామ పార్టీ అధ్యక్షలు తాటి సునీల్ గూడూరు మండల కాంగ్రెస్ మాజీ టౌన్ అధ్యక్షలు సయ్యద్ కరీం పాషా ఇన్స్పెక్టర్ ధారా రాజుఎర్రయ్య జగన్ రమేష్ హుస్సేన్ ముఖేష్ వెంకన్న వెంకటేష్ బాలు యాకయ్య కరీం పాషగ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## శివ మాల ధారణ చేసిన గురుస్వామి



జడ్చర్ల జనవరి 5, (నిజం చెపుతాం)శనివారం భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో గురు స్వామి బొడ్ల విజయకుమార్ ఆధ్వర్యంలో పలువురు యువకులు శివమాల వేసుకున్నారు ఈ సందర్భంగా విజయకుమార్ స్వామి మాట్లాడుతూ శివునికి అత్యంత ప్రతిపాదకమైన కార్తీక మాసంలో శివ మాల ధారణ చేసుకుంటే ఎంతో మంచిదని శివుని అనుగ్రహం ఎప్పటికీ ఉంటుంది శివరాత్రి రోజు శ్రీశైలం వెళ్లి దర్శనం చేసుకుంటే శివ మాల దీక్ష పూర్తి అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు బొడ్ల విజయకుమార్ ధ్యాసమౌని కృష్ణయ్య ఇతర స్వాములు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో నుంచి తిరిగి బీఆర్ఎస్ లో చేరిన నాన్ చెరువు తండా సర్పంచ్ వెంకట్ నాయక్



జడ్చర్ల జనవరి 5, (నిజం చెపుతాం)రాజాపూర్ మండల నాన్ చెరువు తండా నూతన సర్పంచ్ వెంకట్ నాయక్ సోమవారం మాజీ శాసనసభ్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి సమక్షంలో హైదరాబాద్ లోని తన నివాసంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సర్పంచిగా గెలిచిన అనంతరం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిలి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ వెంకట్ నాయక్‌లి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వెంకట్ నాయక్ కు మాజీ మంత్రి లక్ష్మారెడ్డిలి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమానికి హాజరై ప్రారంభించిన కార్పొరేటర్ గద్దె బాబు



వరంగల్ జనవరి 5 (నిజం న్యూస్) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17 వ డివిజన్ పరిధి గాడేపల్లిలో నా బోర్డు సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితకుట్టు మిషిని శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు మాట్లాడుతూ మహిళలకు ఉచిత కొట్టు మిషిన్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అదేవిధంగా డివిజన్ పరిధి అన్ని గ్రామాల్లో నా బోర్డు సంస్థ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని అన్నారు సమస్త వారిని అభినందిస్తూ నా బోర్డు ముఖ్య ఉద్దేశం గ్రామీణ పరిశ్రమల కుటీర పరిశ్రమల హస్తకళలో మరియు అనుబంధ రంగాలకు రుణాలు ఆర్థిక సాంకేతిక సహాయం అందించే ఒక అగ్రగామి అభివృద్ధి బ్యాంకు ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సమ్మేళతాన్ని పెంపొందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం మౌలిక సదుపాయలను అభివృద్ధి చేయడం దీని ముఖ్య లక్షణం అని కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు నా బోర్డు సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మండల పరిషరాములు విజయ్ కుమార్ గ్రామ ఆర్పీలు భవాని విజయ వీరస్వామి సూరయ్య రమేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పొగ మంచు వలన జరిగే ప్రమాదాల నివారణకై,సూచనలు చేసిన,ఖని:టూ టౌన్ సి.ఐ

**- ఎన్.ప్రసాదరావు**



రామగుండం జనవరి 5, (నిజం న్యూస్)8 వ,కాలనీ ప్రజలకు మరియు వాహనదారులకు శీతాకాలంలో ఏర్పడే, పొగ మంచు వలన జరిగే ప్రమాదాల నివారణకై గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. ప్రసాద్ రావు జాగ్రత్తలతో కూడిన సూచనలు చేశారు. శీతాకాలంలో ముఖ్యంగా.. తెల్లవారుజామున పొగ మంచు ఏర్పడుతుంది, దీనివలన దృశ్యమానత తగ్గి ప్రమాదాలు సంభవిస్తాయి.వాహనాలు నడుపుతున్న 2 వీలర్, ఫోర్ వీలర్,హెవీ వెహికల్స్ నడుపుతున్న డ్రైవర్లు వాహనాలకు గల హెడ్లైట్ వేసుకోవాలి మరియు ఫాగులైట్లను ఉపయోగించాలని తెలిపారు.వాహనాన్ని నెమ్మదిగా నడపాలని తెలిపారు.పొగ మంచు ఎక్కువ గా ఉన్న సమయంలో ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని సూచించారు.తక్కువ వేగంతో వాహనాన్ని నడపాలని డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడకూడదని తెలిపారు.దట్టమైన పొగ మంచు ఉన్న సమయంలో డ్రైవింగ్ చేయకుండా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా రోడ్లకు ప్రక్కన భారీ వాహనాలను పార్కింగ్ చేయరాదని తెలిపారు.

# 11ఇన్ క్లైన్ బొగ్గు గని ని,సింగరేణి డ్రెస్ కోడ్ లో సందర్శించిన పెద్దపల్లి ఎం.పీ గడ్డం వంశీకృష్ణ

**- ఎంపీ వంశీకృష్ణకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించిన అర్జీ1 జీ.ఎం లలిత్ కుమార్,సింగరేణి అధికారులు..**





రామగుండం జనవరి 5,( నిజం న్యూస్)బొగ్గు గని లోనికి(అండర్ గ్రౌండ్) వెళ్లి పని స్థలాలను పరిశీలించిన ఎంపీ.గని ఆవరణలోని దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ.కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంపి.సింగరేణిలో నెలకొన్న సమస్యలను ఎంపీ దృష్టికీ తీసుల్లిన సింగరేణి కార్మికులు.సింగరేణి కార్మికులకు సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను మినహాయింపు,మెడికల్ బోర్డు ఏర్పాటు పై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో ఇప్పటికే మాట్లాడడం జరిగింది.మరో మారు వారి దృష్టికి తీసుకువెళ్తాను,అని అన్నారు.సింగరేణి విశ్రాంతి కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ వచ్చేలా పార్లమెంటులో ప్రస్తావించడం జరిగింది.ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు,కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సీతారామన్ దృష్టికి తీసుళ్లాను.పార్లమెంట్ లో..అవకాశం వచ్చినప్పుడు సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడటం జరుగుతుంది.కార్మికుల సొంతింటి కల నెరవేరేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తాను.మారు పేరుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం.ముఖ్యంగా..మహిళ కార్మికుల ఎలాంటి సమస్యలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన ఎంపీ వంశీకృష్ణ.నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు చేపడుతున్నాం.సింగరేణి కార్మికుల రక్షనే ధ్యేయంగా సేఫ్ అండ్ సేఫ్టీ రక్షణ చర్యలు పాటించాలని సింగరేణి అధికారులకు సూచన చేశారు.

# ఓసిపి 5 లో నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు..



రామగుండం జనవరి 5,(నిజం న్యూస్)సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో..2026 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించడం జరిగిందని,ఏఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి కామ్రేడ్ గుర్రం ప్రభుదాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు లో పని చేస్తున్న అధికారుల కు, కార్మికుల కు, ఉద్యోగులకు,కార్మిక సంఘాల నాయకులకు, కార్యకర్తలకు మరియు వారి కుటుంబ సభ్యులందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్ కార్మిక సోదరీ సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ,సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కార్మికుల హక్కుల సాధన కోసం వారి సంక్షమం కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక వర్గం కు తీవ్ర నష్టం జరుగుతుందని,కేంద్రం వల్ల సింగరేణి కి బొగ్గు గనులు రాక ఉన్న గనులు మూత పడుతున్నాయని,కొత్త గనులు కోసం ఏఐటియుసి ఉద్యమాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి ప్రాజెక్టు నాయకులు చీకటి అంజయ్య,చంద తిరుపతి,భక్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 7 న, ఉపాధి కోర్సులపై అవగాహన సదస్సు..



**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం జనవరి 5,( నిజం న్యూస్)జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు 100%జాబ్ గ్యారెంటీతో అందించే వివిధ ఉపాధి కోర్సుల గురించి జనవరి 7న సమీకృత జిల్లా కలెక్టరేట్లో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా నైపుణ్య శిక్షణతో పాటు,100% జాబ్ గ్యారంటీ తో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం, ఎల్.ఎస్.సి �to రెడింగటన్ ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ తో ఉపాధి కోర్సులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.10వ తరగతి,ఇంటర్ పాసైన అభ్యర్థులకు రియల్ టైం ఫార్క్ లిఫ్ట్ ఆపరేటర్ అనే 38 రోజుల వ్యవధి గల కోర్సు,ఇంటర్ ఉత్తీర్ణత తో ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు 53 రోజుల విభక్తి గల సప్లై అసోసియేట్ కోర్సు ఉచితంగా అందించడం జరుగుతుందని,కోర్స్ తో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం, పరిశ్రమల పరిశీలన, స్కిల్ ఇండియా సర్టిఫైట్, 100% జాబ్ గ్యారెంటీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.19 నుంచి 28 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ,యువకులు వార్షిక ఆదాయం మూడు లక్షల లోపు ఉన్న వారందరూ ఉచిత శిక్షణ కోర్సు కు హాజరు కావచ్చని,ఈ కోర్సుల పట్ల అవగాహన కార్యక్రమం జనవరి 7న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నామని, జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గొర్రెలకు ఉచిత నట్టల మందుల పంపిణి కార్యక్రమం

**- కట్కూరు గ్రామ సర్పంచ్ కొడముంజ బాలరాజు.**




వేలేరు జనవరి 5(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం అక్కన్నపేట మండలములోని కట్కూరు గ్రామంలోని గ్రామ సర్పంచ్ కొడముంజ బాలరాజు ఆధ్వర్యంలోని గొర్రెలకు ఉచిత నట్టల టీకాలు వెటర్నరీ డా.రమేష్ వెయ్యడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఉచిత టీకా,మందులు యాదవ సోదరులు వినియోగించుకోవాలని అప్పుడే గొర్రెలు ఆరోగ్యంగా ఉంటాయని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోలుగూరి వెంకటేష్ యాదవ సంఘము అధ్యక్షులు రాజ్ కుమార్, యాదవ సోదరులు ఉన్నారు.

# గోదావరిఖని 11 ఇంక్లైన్ మైన్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరిశీలన

**- కార్మికుల పనితీరు, భద్రత,బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యక్షంగా అవగాహన**





రామగుండం జనవరి 5, (నిజం న్యూస్)రామగుండం గోదావరిఖనిలోని 11 ఇంక్లైన్ మైన్‌ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించారు.ఈ సందర్భంగా..మైన్ లోపలికి దిగిన ఎంపీ కార్మికులు ప్రత్యక్షంగా నిర్వహిస్తున్న పనిని పరిశీలిస్తూ..అక్కడ జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను దగ్గరుండి చూశారుఈ సందర్శనలో స్థానిక జీఎం లలిత్ కుమార్, సీనియర్ నాయకులు మల్లికార్జున్,మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాథ్ తదితరులు ఎంపీతో కలిసి, పాల్గొన్నారు.మైన్ లోపల దాదాపు ఆరు కిలోమీటర్ల మేర నడిచిన ఎంపీ ప్రతి అంశంపై జీఎం ద్వారా, సమగ్ర వివరాలు సేకరించారు.ప్రత్యేకంగా కార్మికుల భద్రతకు తీసుకుంటున్న చర్యలు,సేఫ్టీ పరికరాలు,అత్యవసర పరిస్థితుల్లో చేపట్టే చర్యలపై ప్రశ్నించి తెలుసుకున్నారు. అలాగే కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆరోగ్య భద్రత,పని పరిస్థితులపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా..ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,“బొగ్గు గనుల్లో పని చేసే కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది,వారి భద్రత,సంక్షమం, అవసరమైన అన్ని సదుపాయాలు అందించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటాం”అని స్పష్టం చేశారు.కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీస్తుళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎం.పి భరోసా ఇచ్చారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 05: భూపాలపల్లి జిల్లా ఐడీఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 47 దరఖాస్తులు స్వీకరించి, వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం శాఖలు వారిగా 350 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ వచ్చే వారంలోపే పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నారని, అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు.చాలా శాఖల్లో పెండింగ్ అధికంగా ఉందని, దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం.



తొర్రూరు టౌన్ జనవరి 05(నిజం చెప్పుతాం) తొర్రూర్ టౌన్ పోలీస్ స్టేషన్ విభాగము మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐక్యూఏసి విభాగముల వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు అధ్యక్షతన నిర్వహించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై ఉపేందర్ పాల్గొని ముఖ్యంగా ఆన్లైన్ మోసాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటిని అరికట్టవచ్చని సూచించారు. ఎవరైనా అపరిచితుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు టెన్షన్ పడుతూ వారికి మన వివరాలన్నీ చెప్పకూడదన్నారు. వివిధ రకాల సైబర్ మోసాలను వివరిస్తూ డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని వారు డిజిటల్ అరెస్ట్ అని మిమ్మల్ని భ్రమింప చేసినప్పుడు వారి భ్రమలో పడకూడదని అదేవిధంగా వారి డిమాండ్లను అంగీకరించి మోసపోవద్దని అలాంటి వారిని ఉదాహరణలతో వివరిస్తూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని గుర్తు చేశారు ఎప్పుడైనా ఆన్లైన్ మోసాలకు లోనైనప్పుడు 1930 కి గోల్డెన్ (మొదటి 60 నిమిషాలు) అవర్ లోపు డయల్ చేసినట్లయితే వారి బ్యాంక్ అకౌంట్ బ్లాక్ చేసి రికవరీ చేసుకోవచ్చని తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాములు మాట్లాడుతూ సైబర్ నేరాలపై ముఖ్యంగా యువత అవగాహన కలిగి ఉండి ఇతరులను చైతన్య పరచాలని తద్వారా సైబర్ నేరాలను అరికట్టవచ్చు అన్నారు. మరియు ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ వై రవీంద్రారెడ్డి గారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్లలో వచ్చే వివిధ మోసపూరిత ప్రకటనల లింకులను తెరచి మోసపోకుండా వాటిని నిజమైనవిగా నిర్ధారించుకున్న తర్వాతే ఓపెన్ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ ఆధ్యాపకులు డాక్టర్ శాంతి కుమార్, డాక్టర్ సుజాత మేడం, డాక్టర్ పార్వతి మేడం, డాక్టర్ వాల్యా, డాక్టర్ అంజు ఆరా, డాక్టర్ సునీల్ తదితర అధ్యాపక బృందం మరియు అధ్యాపకేతర బృందం, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పేరెంట్స్ కమిటీ




వరంగల్ జనవరి 5 (నిజం న్యూస్ )వరంగల్ గీసుకొండ మండలం బొడ్డు చింతలపల్లి గ్రామానికి చెందిన కునుమల నరేష్ పర్వతగిరి సాంఘిక సంక్షమ గురుకుల బాలికల పాఠశాల అండ్ కళాశాల పేరెంట్స్ కమిటీ సభ్యుడిగా పేరెంట్స్ కమిటీలో కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నాడు గత కొన్ని రోజుల క్రితం కనుమల నరేష్ అనారోగ్యంతో మృతి చెందగా నరేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించన పర్వతగిరి సాంఘిక సంక్షమ గురుకుల బాలికల పాఠశాల అండ్ కళాశాల పేరెంట్స్ కమిటీ ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలపాక స్వప్న పేరెంట్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నరేష్ కుటుంబానికి ఎల్లవేళలా ఏ ఆపద ఉన్న ఆదుకుంటామంటూ ఆ కుటుంబానికి కొండంత ధైర్యాన్ని అందించి వారి తండ్రి కోరికలను ఆశయాలను నెరవేర్చాలని మంచిగా చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి కమిటీ సభ్యులు జన్ను కుమారస్వామి పసునూరి భాస్కర్ బిర్రు కరుణాకర్ మాదాసి కృష్ణ చిన్న పెల్లి రాజు తనువుల శ్రీవిద్య నరకుడు స్వప్న రవీందర్ గోనెల గౌతమి అంబర్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# మానసిక ఆరోగ్యం పై దృష్టి సారించాలి

తొర్రూరు జనవరి 03(నిజం చెప్పుతాం)ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం పై దృష్టి సారించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మీరాజ్, డాక్టర్ కే మానస లు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒత్తిడిని ఎలా జయించాలి, మానసిక, శారీరక ఆరోగ్యానికి ఉన్న సంబంధం పై వైద్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..మానసిక సమస్యలు ఆరోగ్యం పై ప్రభావం చూపిస్తాయని, మానసికంగా దృఢంగా ఉంటేనే శారీరక ఆరోగ్యం సక్రమంగా ఉంటుందన్నారు. నేటితరం మానసిక ఒత్తిడి బారిన పడుతున్నారని, ఖాళీగా ఉండకుండా నిత్యం ఏదో ఒక పనిలో తలమునకలు కావాలని సూచించారు.ఒత్తిడిని తగ్గించడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. కనీసం 6 గంటల పాటు నిద్రపోవాలని, పౌష్టిక, సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు.




మానసిక ఒత్తిడితో కుంగిపోయే వారిని కుటుంబ సభ్యులు, స్నేహితులు కనిపెట్టి అవసరాన్ని బట్టి వైద్య నిపుణుల దగ్గరికి తీసుకువెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతి కుమార్, అధ్యాపకులు సుజాత, పార్వతి, వాల్య నాయక్, అంజు ఆరా, సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## టి జి ఓ సంఘ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్:

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరెట్ జనవరి 5, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా కల్క్టెట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో)అసోసియేషన్ కాలమని (క్యాలెండర్ )ను, గోడ పత్రికల టేబుల్ స్టిక్కర్ లను జిల్లా పాలనాధికారి శ్రీమతి గరిమా అగర్వాల్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లొ ఆ సంఘ నాయకులు, సభ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ టీజీవో అసోసియేషన్ కు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలొ అదనపు కలెక్టర్ జి.నగేష్ తో పాటు సంఘ జిల్లా అధ్యక్షడు సమర్ సేన్, కార్యదర్శి సయ్యద్ జబీ, వర్కింగ్ ప్రెసిడెంట్ జోగం రాజు, కోశాధికారి రసూల్, ఉపాధ్యక్షడు టి. నాగరాజు, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, జి.అనిల్, వి.చంద్రకళ, కార్యనిర్వాహక కార్యదర్శి బి. సాగర్, ప్రచార కార్యదర్శి



ఆర్. శేఖర్, కార్యవర్గ సభ్యులు ఎ.కవిత, కే.వినయ్, ఏం. పి. వోలు ఆరిఫ్, వీరయ్య తదితరులు పాలొగొన్నారు.

## పద్మశాలి సంఘం అద్వార్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం:

తంగళ్లపల్లి, జనవరి 5 (నిజం చెపుతాం): తంగళ్లపల్లి మండలం, ఇందిరమ్మ కాలనీ గ్రామంలో నూతన సర్పంచ్, పాలక వర్గానికి గ్రామ పద్మశాలి కుల భాందవ్యులు అందరూ కలిసి, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేసారు. పద్మశాలి కుల బంధువులకు కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ కాలనీ, కేసిర్ నగర్ గ్రామ సర్పంచ్ గడ్డం రచన మధుకర్ (చోటు), ఈ సందర్బంగా సర్పంచ్ గడ్డం రచన (చోటు) మాట్లాడుతూ, పద్మశాలి ఆడ బిడ్డగా మీరు నన్ను గెలిపించిన మన కుల బంధువులకు అన్ని వేళల మా సహకారం ఉంటుందని, అలాగే పద్మశాలి సంప్రదాయ అధ్వర్యంలో జరిగే ఉగాది పండుగ, మార్కండేయ జయంతి, రాఖి పండుగలు, అన్ని విధాలుగా అంగరంగా వైభవంగా అందరి సహకారంతో కలిసి కట్టుగా మన పద్మశాలి



సంఘాన్ని అభివృద్ధి చేసుకుందాం అని పిలుపునిచ్చి, హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల భాంధవ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ శర్మ జయంతి సందర్బంగా
# ఉచిత శుద్ధి జల ప్లాంట్ ఆవిష్కరణ





ఇల్లంతకుంట జనవరి 5(నిజం చెపుతాం)అబశ్రీశ్రీఇల్లంతకుంట మండల కేంద్రాన్ని చెందిన ప్రముఖ పురోహితుడు కీర్తిశేషుడు మూగు దామోదర శర్మ 75వ జయంతిని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.తన కుమారుడు ఉపసర్పంచ్ మూగు దామోదర్ రాజ శర్మ నేతృత్వంలో ఇల్లంతకుంట గాంధీ సమీపంలో ఉచిత శుద్ధ జల ప్లాంట్ ఆవిష్కరించారు. అదేవిధంగా ఎల్లమ్మ ఆలయంలో గ్రామస్తులకు మండల ప్రజలకు అన్నదాన ప్రసాదన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు,మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,సర్పంచ్ మామిడి రాజు,వార్డు సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షడు పల్లె నరసింహారెడ్డి,ఒగ్గు నర్సయ్య యాదవ్ తో పాటుగా మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శివదీక్షలు







నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 5 సోమవారం తెలంగాణలోనే ప్రసిద్ద పుణ్యక్షత్రం అయిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయంలో శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. శివ స్వాముల ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయం మార్మోగింది ఆలయంలోని అభిషేక మండపంలో ఆలయ అర్చకులు అధ్వర్యంలో దాదాపు 200 మంది శివ భక్తులు శివుడి మాలధారణ ధరించారు. నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివమాల ధారణ వేశారు. ప్రతి యేట శివరాత్రి ముందు శివుడి మలధారణ చేసి, శివరాత్రి నాడు లింగొద్భవ సమయంలో మాల విరమణ చేస్తారు. అయితే దాదాపు 32 సంవత్సరాల నుండి వేములవాడ రాజన్న క్షత్రంలో ప్రతియేటా శివుడి మాల వేసుకోవడం అనవాయితీగా వస్తుంది. మానవుడు భగవత్ దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి, సిరి సంపదలు, సుఖ సంతోషాలు కల్గుతాయని భక్తుల విశ్వాసం. దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష, లయకారుడైనా శివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకం. అందుకే శుభకరుడైన మహాశివుడిని భక్తులు కొలుస్తారు.

## తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పెన్షనర్స్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**- జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేశ్వర్లు**

నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 5 సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో ఎస్. టి. ఓ అధికారి బాలరాజు చేతుల మీదిగా ఈరోజు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో డైరీ. మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా పంజాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2023- 24 సంవత్సరంలో రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల బకాయిలు ఇంతవరకు చెల్లించలేదు మరియు ఇప్పటివరకు రావలసిన ఐదు డిఏలు బకాయిలు ఉన్నది మరి పిఆర్సి కూడా ప్రకటించలేదు మరియు హెల్త్ కార్డు విషయంలో జాప్యం జరుగుతున్నది వెంటనే ప్రభుత్వం స్పందించి మరి ఉ



పాధ్యాయులకు మరియు పెన్షనర్లకు వెంటనే హెల్త్ కార్డు మంజూరు చేసి హెల్త్ కార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములవాడ అధ్యక్షడు కమ్మరి సత్తయ్య. ఐ దేవయ్య. వి శంకరయ్య. జగన్.అంజయ్య. వి భూమయ్య. ఆనందరెడ్డి శ్రీనివాస్. ఆనంద చారి. తిరుపతి. మరియు తదితరులు పాల్గొన్నారు

## నూతన పాలకవర్గనికి సన్మాన కార్యక్రమం

ఇల్లంతకుంట జనవరి 5(నిజం చెపుతాం)పెద్దలింగాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బోయిని తిరుపతి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య,ఉపసర్పంచ్ ఎల్లావెని రమేష్ ,వార్డు సభ్యులు లకు ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పాఠశాలకు విద్యార్థులకు ఏ విధమైన అవసరాలు ఉన్న సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ తిరుపతి పాఠశాల అమ్మ ఆదర్శ




కమిటీ,ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలి...!!

**- అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు**




నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పర్యాటక రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు అన్నారు. శాసనసభలో టూరిజం శాఖపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, వేములవాడలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను వివరించారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.150 కోట్ల నిధులు వెచ్చిస్తూ విస్తరణ పనులు ఊపందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ దేవదాయ శాఖ మంత్రి,ఉమ్మడి జిల్లా మంత్రులు సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రతి శుక్ర, శని, ఆదివారాలతో పాటు సోమవారం రోజున కూడా వేములవాడకు 50 వేల నుంచి లక్ష వరకు భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భక్తులకు మరింత ఆకర్షణగా ఉంటుందన్నారు. అలాగే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సమీపంలోని నాంపల్లి గుట్టకు రోప్‌వే ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందని చెప్పారు. ఆ ప్రాంతం ఎత్తైన ప్రదేశం కావడంతో అక్కడ ఒక ఎయిర్‌క్రాఫ్ట్ మోడల్ ఆకర్షణ కూడా ఏర్పాటు చేయవచ్చని సూచించారు.మిడ్ మానేరు డ్యామ్‌లో కూడా బోటింగ్‌కు విశేష అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్ల వద్ద నిరుపయోగంగా ఉన్న బోటును అక్కడికి తరలించి, అదనపు బోట్లు ఏర్పాటు చేస్తే వేములవాడకు వచ్చే భక్తులకు మరింత పర్యాటక అనుభవం లభిస్తుందన్నారు.వేములవాడలో నిర్మించిన హరిత హోటల్ సరైన ప్రమాణాలతో లేకపోవడంతో భక్తులు ఆశించిన స్థాయిలో వినియోగించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన ప్రమాణాలతో పునర్నిర్మాణం చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 90 శాతం పూర్తయిన హరిత హోటల్ను మిగిలిన పనులు

## కోనసీమ గుండెలపై మరో కుంపటి- ఇరుసుమండ గ్రామంలో బ్లో అవుట్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (మలికిపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... జనవరి 5..,నిజం చెపుతాం న్యూస్...అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఉత్పత్తిలో ఉన్న ఒ.ఎన్.జి.సి.బావి ఆగిపోవడంతో సోమవారం వర్క్ అవర్ రిగ్గుతో అక్కడ పనులు చేస్తుండగా ఒక్కసారిగా భారీ ఎత్తున క్రూడ్ తో కూడిన గ్యాస్ ఎగసిపడి గ్రామంలోకి చొచ్చుకుని వచ్చింది. ఈ హఠాత్పరిణామానికి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, స్థానిక ప్రజలు భీతిల్లి పరుగులు తీశారు. కొంతసేపటికి ఆ ప్రదేశంలో రాపిడికి మంటలు చెలరేగాయి. ప్రమాద విషయం తెలుసుకున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని స్థానిక ప్రజలను సురక్షత ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు.చుట్టుపక్కల ప్రాంతాల్లో మైక్ అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేశారు.అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధురర్ కూడా వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక కార్యక్రమాలను పర్యవేక్షంచారు.కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,మంత్రి అచ్చెం నాయుడు కూడా అధికారులతో



మాట్లాడి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు కూడా ప్రమాద కారణాలను తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కూడా సంఘటనా స్థలానికి వెనువెంటనే చేరుకున్నారు.ఎమ్మెల్యే వరప్రసాద్ ప్రజలకు ధైర్యం చెప్పారు.మరోవైపు ప్రతిసారి ఇటువంటి సంఘటనలు జరగడం పట్ల కోనసీమ వాసుల్లో ఆందోళన నెలకొంది. కోనసీమ గుండెల్లో మరో కుంపటి అంటూ స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా 1994లో జరిగిన పాస్టర్లపూడి, బోడసకుర్రు బ్లో అవుట్ ప్రమాద ఘటనను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పలువురు గుర్తు చేసుకుంటున్నారు.ఇరుసుమండ బ్లో అవుట్ ప్రమాదంలో మంటలు త్వరగా అదుపులోకి రావాలని కోనసీమ వాసులు కోరుకుంటున్నారు. మంటలు త్వరగా ఆర్పే దిశగా అన్ని ప్రయత్నాలు ప్రారంభించినట్లు ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఓఎన్జిసి ప్రతినిధులు ప్రకటించారు.

# ఉదయం హెూటల్ ప్రారంభంఉ సినీ హీరో కళ్యాణ్ రామ్.

కాకినాడ, జనవరి 5 (నిజం ప్రతినిధి):నలుగురు యువ మిత్రులు వ్యాపారంగంలో రాణించాలని ఆశయంతో ది ఉదయం కేఫ్ అనే హెూటల్ ప్రారంభించారని దానిని అందరూ సహకరించి ప్రోత్సహించాలని సినీ నటుడు హీరో నందమూరి కళ్యాణ్ రామ్ ఆకాంక్షంచారు. వీరు కొద్ది రోజుల క్రితం భీమవరంలో ఉదయం కేఫ్ ప్రారంభించి తర్వాత కాకినాడలో సోమవారం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సోమవారం సర్పవరం సెంటర్లో ది ఉ దయం కేఫ్ హెూటల్ను ఆయన ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడారు.కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ వంశీ, పవన్, వంశీ , హర్ష అనే నలుగురు మిత్రులు ఈ నూతన వ్యాపార రంగంలోకి అడుగిడారని అందువలన వీరిని ప్రోత్సహించాలని కళ్యాణ్ రామ్ సూచించారు. సరసమైన ధరల్లో నాణ్యతతో కూడిన ఆహారం ఈ ఉ దయంలో లభిస్తుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో



ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ ఎంపీ చుంద్రు శ్రీహరి రావు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, చుంద్రు సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించండిఉ పితాని.

కాకినాడ, జనవరి 5 (నిజం ప్రతినిధి): నగర పరిధిలో ఫుట్ పాత్ మీద పాదచారులు నడవలేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, వాటిపై ఆక్రమణలు తొలగించాలని జనసేన మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము సోమవారం మున్సిపల్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. మెయిన్ రోడ్డు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ మొదలు జగన్నాధపురం పాత వంతెన వరకు రహదారి ఇరువైపులా ఫుట్ పాత్ లను దుకాణ యజమానులు ఇష్టారాజ్యంగా ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్ల నడిచే పాదచారులు మెయిన్ రోడ్ లో నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకవేళ ట్రాఫిక్ రద్దీగా ఉన్న రహదారిపై నడిస్తే వేగంగా వచ్చే వాహనాలు కారణంగా ప్రమాదానికి గురై ఆస్కారం ఉందని ప్రజలు భయపడుతున్నారన్నారు.




రోడ్లపై , డివైడర్ల మధ్యలో అనధికారిక , ఫ్రీ లెఫ్ట్ టర్నింగ్, ఫ్రీ రైట్ టర్నింగ్ లలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు వలన వాహనదారులకు కానీ ప్రజలకు గాని ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని, కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కాకినాడ జనవరి 5 (నిజం ప్రతినిధి):స్థానిక రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో యశ్విన్ రుద్విక్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, భోజన ప్యాట్లు పంపిణీ జరిగింది .ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ .కృష్ణమోహన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ కార్యదర్శి శ్రీవాణి తన మనవడు రుద్విక్ రెండవ పుట్టినరోజును పురస్కరించుకుని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు .శీతాకాలంలో దుప్పట్లు వృద్ధులకు ఎంతో ఉపయుక్తమని అన్నారు. లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ తమ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు ప్రస్తుతం ఉన్న బ్యాచ్ ఈ నెలాఖరుతో పూర్తవుతుందని ఫిబ్రవరి ఫస్ట్ నుంచి కొత్త బ్యాచ్ రానున్నట్లు తెలిపారు. ఈ నెల 9న సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలకు ముగ్గులు తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీదేవి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో



లయన్ ఎం వి ఎస్ ఎల్ ప్రసూన అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ఓం నమశ్శివాయ, ఎస్ .శ్రీ నగేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి

**-కలెక్టర్ హనుమంతరావు**

రాజపేట,జనవరి5(నిజంచెపుతాం) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశాలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రాజపేట మండలంలోని బసంతాపురం,నర్సాపురం గ్రామాల్లో అకస్మికంగా పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి అయిన పనులకు బిల్లు వచ్చాయ అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేస్తే బిల్లులు వస్తాయన్నారు. ఈ





కార్యక్రమంలోఆయా గ్రామాల సర్పంచ్ లు మెండు రత్నమాల,ఏమ్మ శిరీష నాగరాజు, ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ కిషన్,హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని యువకుడు మృతి

వలిగొండ జనవరి 5 (నిజం చెపుతాం)యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మృతుని తల్లి జలసుత్రపు మహాలక్ష్మ చెన్నారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుంటూరు జిల్లా పుత్తూరు గ్రామానికి చెందిన జలసుత్రపు నరేష్ (26) గత సంవత్సర కాలంగా స్థానిక మహేంద్ర ట్రాక్టర్ షోరూంలో మెకానిక్ గా పనిచేస్తున్నాడు. తన ఒంట్లో నీరసంగా ఉ ందని చెప్పి డ్యూటీకి పోవడం లేదని తన తల్లి మహాలక్ష్మతో చెప్పి ఇంట్లోనే ఉన్నాడు. అనంతరం ఆమె స్థానికంగా ఉండే కూరగాయల తోటలో రోజులాగే పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి తన కుమారుడు ఇంటి స్లాబ్ హుక్కుకు చీరతో ఉరివేసుకొని మృతి చెంది ఉండటాన్ని చూసింది. వెంటనే మృతదేహాన్ని రామన్నపేట మార్చురీకి తరలించారు. గత కొన్ని నెలలుగా తన కొడుకు అప్పులు చేస్తున్నాడని మద్యానికి బానిస అయ్యి నిరాశకు గురవుతున్నాడని తెలిపింది. తన కుమారుని మరణం పట్ల ఎటువంటి అనుమానం లేదని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఫిర్యాదుదారు విచారణ జరిపి చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను కోరింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన రేషన్ షాపులు మంజూరు చేయండి

**- కలెక్టర్ కి వినతి చేసిన జనగాం సర్పంచ్ లోడె రఘు**

సంస్థాన్ నారాయణపురం,జనవరి05,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామపంచాయతీ లోని ఆరెగూడెం,లో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేయాలని జనగాం సర్పంచ్ లోడె రఘు భువనగిరి పట్టణంలో కలెక్టర్ ఆఫీసు నందు ప్రజావాణిలో కలెక్టర్ కి వినతిని చేశారు.ఇందుకుగాను కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.



# రైతుల విద్యుత్ ఓవర్ లోడ్ సమస్య ను పరిష్కరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,జనవరి05,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని డాకు తండా పరది కోపులతండాలో విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యతో బాధపడుతున్న రైతులు సర్పంచ్ కరెంటోత్ శ్రీనివాస్ నాయక్,దృష్టికి తీస్కుళ్లారు.సర్పంచ్ శ్రీను నాయక్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,కి వివరించారు.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, 63 ృ వి,ట్రాన్స్ఫార్మర్,ను ఏర్పాటు చేశారు.ఓవర్ లోడ్ సమస్య తీరడంతో రైతులు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి తండావాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు,మాజీ వార్డ్ నెంబర్లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టలో ప్రభుత్వ మహిళా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలి

**-ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

యాదగిరిగుట్ట,జనవరి5(నిజంచెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో మహిళ క్యాంటీన్స్ వల్ల మహిళలు అభివృద్ధి తో పాటు గౌరవం పెరిగిందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు సోమవారం రోజు అసెంబ్లీలో మాట్లాడుతూ. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో భక్తులు ఎక్కువ వస్తుంటారు కావున మహిళా క్యాంటీన్లను యాదగిరిగుట్టలో ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క ని కోరడం జరిగింది.దీని ద్వారా యాదగిరిగుట్ట పరిసర ప్రాంత మహిళలు ఆర్థిక అభివృద్ధి జరుగుతుంది. కావున ప్రభుత్వం తరపున మహిళా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని కోరారు.మన ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళకు పెద్దపీట వేయడం వల్ల సర్పంచ్ ఎన్నికల్లో 70% శాతం మెజార్టీ రావడం జరిగిందన్నారు..ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,మహిళలకు పెట్రోల్ బంకులకు ఓనర్లను చేయడం, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇవ్వడం వల్ల మహిళలకు ఆత్మ గౌరవం పెరిగిందన్నారు.గత 10ఏళ్ల పాలనకు ఈ రెండు సంవత్సరాల పాలనలో మహిళలు కాంగ్రెస్ అంటే మా కుటుంబం అనే ఆలోచనతో మద్దత్తు ఇవ్వటం జరిగిందన్నారు.గత ప్రభుత్వం విస్మరించిన వడ్డీలేని ఋణలు,ఇప్పటికి మన ప్రభుత్వం మూడు



దఫాలుగా ఇవ్వడం జరిగిందని.దీని ద్వారా మహిళలు ఆర్థిక బలోపేతం అవుతారన్నారు.గ్రామాల్లో ఇందిరమ్మ చీరలు మహిళ సంఘాలకే వస్తాయనే ఆలోచనలో ఉన్నారని 18 సంవత్సరాలు నిండి,90 సంవత్సరాల వృద్ధ మహిళలకు కూడా చీరలు ఇవ్వాలని కోరారు .గత ప్రభుత్వం 60 రూపాయల చీరలు పంచి మహిళల ఆత్మగౌరవం దెబ్బతీసారని,మన ప్రభుత్వం నేతన్నలతో నెచిన ఈ విలువైన చీరను అర్హులైన మహిళలందరికీ ఇవ్వాలని కోరారు.తల్లిగారి ఇంటి నుండి మాఅన్న రేవంతన్న పంపిస్తున్న చీర కట్టుకోవాలని మహిళలు సంతోషిస్తున్నట్లు తెలిపారు.

# పెన్షనర్ల సంఘం నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ

ఆలేరు జనవరి 5 (నిజం చెపుతాం) ఆలేరు ఉప కోశాధికారి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగులు మరియు పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 డైరీలు మరియు క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆలేరు ఉప కోశాధికారి కట్టా శ్రీనివాసులు మరియు సీనియర్ ఖాతాల అధికారి బత్తిని శ్రీనివాస్ సంయుక్తంగా డైరీలు,క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మకంటి బాలరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ,విశ్రాంత ఉ ద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వం పెన్షనర్లకు సంబంధించిన బకాయిలు మరియు వైద్య బిల్లులను అత్యంత ఆలస్యంగా,కొన్నింటినే విడుదల చేస్తున్నందున,మంజూరైన మొత్తాలను వెంటనే పరిష్కరించి పెన్షనర్లకు సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సరంలో పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఆవిష్కరణ




కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది గుర్నాద్,సుజాత,సర్వేశ్వర్ పాల్గొన్నారు.అలాగే ఆడిట్ బృంద సభ్యులు జీవన్,సరోజు మరియు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోపరాజు లక్ష్మనారాయణ,రామ నరసయ్య,వెంకటేశ్వర రావు (విశ్రాంత జిల్లా ఖజానా అధికారి),మొరిగాడి చంద్రమౌళి గౌడ్,మొగుల్ల సుధాకర్ రెడ్డి,వీసం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ వినియోగదారుల చైతన్య యాత్ర పోస్టర్ రిలీజ్ చేసిన జిల్లా ఎస్పీ





**- సీసీఐ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్పారెడ్డి**
**- సీసీఐ స్టేట్ సెక్రటరీ ప్రవీణ**
**- వనపర్తి జిల్లా కన్స్యూమర్ ప్రెసిడెంట్ బంకల రవీందర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 05 (నిజం చెపుతాం)నేడు వనపర్తి జిల్లా ఎస్పీ ఆఫీస్ ఛాంబర్ లో భారత్ వినియోగదారుల చైతన్య యాత్ర పోస్టర్ రిలీజ్ చేసిన వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి.ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ కన్స్యూమర్ అవేర్నెస్ ప్రోగ్రాం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ప్రోగ్రాములు మీరు ఇంకా చాలా చేయాలని అభినందించడం జరిగింది. వినియోగదారుల తరపున కోర్టులో కేసులు వేస్తున్నారా వినియోగదారుల తరపున మీరు పోరాడాలని చెప్పడం జరిగింది. స్టేట్ వైస్ గా ఎన్ని కేసులు వేశారు ఎంతమంది వినియోగదారులకు కేసులను గెలిపించారు అని ఎస్పీ అడగడం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఇండియా తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్పారెడ్డి, సిసిఐ తెలంగాణ స్టేట్ సెట్రరీ ప్రవీణ, కన్స్యూమర్ జిల్లా ప్రెసిడెంట్ బంకల రవీందర్.

# తెలంగాణలో మరో 17 మంది మావోయిస్టులు మాత్రమే ఉన్నారు: డీజీపీ

రాష్ట్రానికి చెందిన మరో 17 మంది మావోయిస్టులు లొంగిపోతే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా నిలుస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన వారు 17 మంది మాత్రమే ఉన్నారని ఆయన వెల్లడించారు. వారిలో కేంద్ర కమిటీలో నలుగురు, రాష్ట్ర కమిటీలో ఐదుగురు, డివిజన్ కమిటీలో ఆరుగురు, అండర్ గ్రౌండ్లో ఇద్దరు ఉన్నారని తెలిపారు. వారిలో ఐదుగురు మహిళలు ఉ న్నారని ఆయన అన్నారు.ఈ 17 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2.25 కోట్ల రివార్డు ఉందని ఆయన చెప్పారు. వారంతా లొంగిపోవాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. ఆపరేషన్ కగార్ గడువు లోపే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలిస్తే పోలీసు శాఖ నుంచి వారికి అవసరమైన సహాయం అందుతుందని ఆయన అన్నారు.

# వినియోగదారుల చైతన్య సదస్సు..







**- విద్యార్థులు ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలి**
**- వనపర్తి జిల్లా కన్జ్యూమర్ వెల్ఫేర్ సొసైటీ**
**- సిసిఐ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్పారెడ్డి**
**- సీసీఐ తెలంగాణ సెక్రటరీ ప్రవీణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 05 (నిజం చెపుతాం)నేడు వనపర్తి జిల్లా కేంద్రంలోని బాయ్స్ హైస్కూల్లో నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ సెలబ్రేషన్స్ 2025 లో భాగంగా విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, సీసీఐ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు సిసిఐ తెలంగాణ సెక్రటరీ ప్రవీణ మేడం మాట్లాడుతూవినియోగదారులు చెల్లించిన ప్రతి రూపాయికి సరియైన ప్రతిఫలం పొందలేకపోతున్నారు, డబ్బులు చెల్లించి సరుకులు కొంటున్నారు, అనేక రకాలైనటువంటి టాక్స్ లను చెల్లిస్తున్నారు, కానీ సరియైన ప్రభుత్వ సేవలు పొందలేకపోతున్నారు, ఆహార పదార్థాలలో అనేక రకాలుగా కల్తీలు విల్లయతాండం చేస్తున్నాయి పాలు, నూనె, నెయ్యి మొదలుకొని విలాస వస్తువులు,అనేకంగా ఉన్నాయి ముఖ్యంగా బండి కోట్లు,మొదలుకొని మిఠాయి షాపులు, హొటళ్లు,రెస్టారెంట్లు, ధాబాలు, నిబంధనలకు విరుద్ధంగా నాసిరకం నూనె రసాయనాలు, రంగులు, విరివిగా వినియోగిస్తున్నారు, ఫ్రిజ్జులలో నిల్వ ఉంచిన మాంసము, చేపలు, చైను వాడుతున్నారు, మార్కెట్లో కూరగాయలు, మాంసము, చాపలు పండ్లు, విక్రయించేవారు తూకంలో మోసాలు చేస్తున్నారు, మరియు హాస్పిటల్స్ కి వెళ్తే అనవసరమైన టెస్టులు రాస్తూ వినియోగదారులకు ఆర్థికంగా నష్టం చేకూరుస్తున్నారు, అంతేకాదు డాక్టర్లు జనరిక్ మందులు వ్రాయాలని ప్రభుత్వ ఆదేశాలు, మరియు ఈ మధ్యకాలంలోనే సుప్రీం కోర్టు కూడా జనరిక్ మందులు రాయాలని ఆదేశించినప్పటికీ కమిషన్లకు కక్కుర్తి పడి కొంతమంది డాక్టర్లు బ్రాండెడ్ మెడిసిన్స్ రాస్తున్నారు. కొన్ని కార్పొరేట్ హాస్పిటల్ తన హాస్పిటల్ లోనే మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకొని, అధిక ధరల మందులు మాత్రమే విక్రయిస్తూ ఉన్నారు, మరియు కొంతమంది ఆర్.ఎం.పీ. లు, పీ.ఎం.పీ, డాక్టర్లు వారి పరిధికి మించి ట్రీట్మెంట్ చేస్తున్నారు. అనేకమంది అమాయక వినియోగదారులు ఎంతగానో నష్టపోతున్నారు, మరియు పిల్లల విద్య విషయానికి వస్తే ప్రైవేట్ పాఠశాలలు చట్ట విరుద్ధంగా పాఠశాలల్లోనే పుస్తకాలు బూట్లు, బ్యాగులు, డ్రెస్సులు, కొనిపిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి, ఇట్టి విషయంలో జిల్లా పాలన అధికారులైన తమరు పూర్తిస్థాయి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్,జిల్లా విద్య శాఖ అధికారిగారిని నిరంతరం తనిఖీలు కొనసాగే విధంగా మరియు తూనీకల కొలతల అధికారి గారిని పూర్తిస్థాయిలో నిరంతరం తనిఖీలు కొనసాగేలాగా చూడాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ లో నాసిరకం డాక్టర్లను నియంత్రించాలని బోకస్ హాస్పిటల్స్ ను మరియు మెడికల్ షాపులను నిరంతరం చెక్ చేసి ఎప్పటికప్పుడు నివేదికలను పత్రికా ప్రకటనల ద్వారా వినియోగదారులకు తెలియపరచడం వల్ల వినియోగదారులకు మేలు చేకూర్చిన వారవుదురు కావున పూర్తిస్థాయి అధికారులను నియమించి సమస్యల పరిష్కారశీ చేయగలరని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ ప్రవీణ మేడం, బాయ్స్ హై స్కూల్ హెచ్ఎం శివాజీ గారు. కన్జ్యూమర్ వనపర్తి జిల్లా ప్రెసిడెంట్ బంకల రవీందర్, జాయింట్ సెక్రటరీ శివప్రసాద్, పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడపరాదు






**- వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్.**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 05 (నిజం చెపుతాం)మైనర్లు వాహనాలు నడపరాదు అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోటలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్ భద్రత వారోత్సవాలలో మరియు నేషనల్ యూత్ డే వారోత్సవాలలో భాగంగా మోటార్ వెహికల్ యాక్ట్ మరియు డ్రగ్స్ నివారణ మరియు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ మెయినర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానుల పై కేసులు నమోదు అవుతాయి అని తెలియజేశారు. బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం మైనర్ల వివాహాలకు సహకరించిన ప్రతి ఒక్కరు శిక్ష అర్హులు అవుతారని తెలిపారు. విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాము అని 18 సంవత్సరాలు దాటిన తరవాత వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా బస్ డిపోలోని డ్రైవర్స్ కు మరియు సిబ్బంది కి మోటార్ వెహికల్ యాక్ట్ మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. సువర్ణ ఆధ్వర్యంలోని కళబృందం రోడ్ భద్రతకు సంబంధించిన పాటలను పాడి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బస్ డిపో నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ రఘు, డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సైదులు, ట్రాఫిక్ ఎస్సై సురేందర్, పారా లీగల్ వాలంటీర్ రాజేందర్, వెంకటేశ్,అనిల్ మరియు నాగరాజు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన స్వర్గీయ జయరాములు కుటుంబం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 05 (నిజం చెపుతాం)వనపర్తిలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు తమ తండ్రి గారి పేరును పెట్టడం గర్వించదగ్గ విషయమని మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జయరాములు కూతురు కవిత,కుమారుడు వశిష్టలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ తండ్రి స్వర్గీయ జయరాములు వనపర్తి శాసనసభ్యులుగా నియోజకవర్గంకు ఎంతో సేవ చేశారని గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా నియోజకవర్గంలో ఉన్న మా నాన్న పేరును ప్రస్తావించలేదని నేడు మీరు మా నాన్న సేవలను గుర్తించి ఆయన పేరును ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు పెట్టడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని వారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే నీ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయరాములు పేరును ఇప్పుడు నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నామకరణం చేసేందుకు చేయవలసిన పనులు పూర్తయ్యాయన్నారు. ఎటువంటి అవసరాలు ఉన్న తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తన దృష్టికి తీసుకురావాలన్నారు.



# జిల్లా కేంద్రంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ కళాభవనం నిర్మించాలి

**- సామాజికవేత్త గంధం నాగరాజు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 05 (నిజం చెపుతాం)నేడు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కళాభవనం నిర్మించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని 15 మండలాల నుంచి అనేక గ్రామాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం జిల్లా కేంద్రానికి తరచుగా వస్తుంటారని, ప్రజాసభలు, సమావేశాలు, మహనీయుల జయంతి ఉత్సవాలుప్రత్యేకించి డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడానికి ఒక సౌకర్యవంతమైన కళాభవనం ఎంతో అవసరం. ఈ వినతి పత్రాన్ని సామాజికవేత్త గంధం నాగరాజు మరియు లీగల్ వాలెంటరీ వెంకటేష్ జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కళాభవనం నిర్మిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు నిర్మాణం ప్రారంభం కాకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూలు పార్లమెంటు సభ్యులు మల్లు రవి,వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి, అలాగే జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి, ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నుంచి రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయించి, రాబోయే అంబేద్కర్ జయంతి నాటికి కళాభవనం నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. జిల్లా ప్రజల దీర్ఘకాలిక అవసరాలను తీర్చేలా, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలిచే డా. బాబాసాహెబ్ అంబేద్కర్ కళాభవనం నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆకాంక్షస్తున్నారు.

# ఆపరేషన్ స్మైల్ ద్వారా పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 05 (నిజం చెపుతాం)సోమవారం ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా సంక్షమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు విద్యాలయాల్లో పాఠాలు నేర్చుకోవాలి తప్ప ఏ ఇతర పనుల్లో ఉండకూడదని చెప్పారు. ఇటుక బట్టి వ్యాపారాలు, హొటళ్లు, మెకానిక్ షాప్, బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద భిక్షటన చేయటం వంటి వారిని ఆపరేషన్ స్మైల్ ద్వారా గుర్తించి పిల్లలను పాఠశాలల్లో చేర్పించి సంబంధిత యాజమానుల పై కేసులు చేయాలని సూచించారు. జిల్లా సంక్షమ శాఖ, పోలీస్, లేబర్, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఆపరేషన్ స్మైల్ ను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా సంక్షమ అధికారి సుధారాణి, డి.సి.పి.ఓ రాంబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి





**- కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 05 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ భూభారతి పెండింగ్ దరఖాస్తులపై అన్ని మండలాల తహసీల్దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తుల పరిష్కారం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, కాబట్టి పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని తహసిల్దార్లకు ఆదేశించారు. ఆన్లైన్ లో మండల స్థాయి నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ లాగిన్ కు వచ్చిన ఫైల్స్ కు సంబంధించి ఫిజికల్ ఫైళ్లను కూడా తప్పనిసరిగా పంపాలని సూచించారు. రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ఆయా దరఖాస్తులకు సంబంధించి తహసిల్దార్లు ఫైల్స్ పంపే క్రమంలో సంవత్సరం వారీగా పహానీలను కూడా జత చేయాలని సూచించారు. సీసీఎల్ఏ నుంచి భూభారతి దరఖాస్తులపై తరచుగా సమీక్ష జరుగుతోందని కాబట్టి దరఖాస్తుల పరిష్కారం పై వేగం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొత్త మండలాలకు సంబంధించిన తహసీల్దార్ లతో మాట్లాడుతూ ఆయా మండలాల్లో సొంతభవనాల నిర్మాణం ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. సొంత భవనాల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని, జనవరి 26వ తేదీ లోపు ఆయా మండలాల్లో అద్దె భవనాల్లో కాకుండా సొంత, ప్రభుత్వ భవనాల్లోకి మారే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని మునిసిపాలిటీ లలో పబ్లిష్ చేసిన ఎలక్ట్రోరల్ రోల్స్ లో తప్పులపై ఫిర్యాదులు వస్తున్నాయని, తహసిల్దార్లు మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకొని ఫిర్యాదులపై వెరిఫై చేయాలన్నారు. ఎలక్ట్రోరల్ రోల్ లో గ్రామీణ ఓటర్లు ఉంటే వారిని తొలగించాలని, అదేవిధంగా ఎవరైనా ఓటర్లకు సంబంధించి వార్డులు తప్పుగా మ్యాప్ అయి ఉంటే వాటిని కూడా పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖిమ్యా నాయక్, ఏవో భాను ప్రకాష్, తహసిల్దార్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు: మంత్రి నారా లోకేశ

వైస్ ఛాన్సలర్లు (వీసీలు) కేవలం పరిపాలన అధిపతులుగా మిగిలిపోకూడదని, విద్యారంగాన్ని నడిపించే నాయకులుగా, సంస్కరణల రాయబారులుగా పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. జ్ఞాన ఆధారిత సమాజాన్ని నిర్మించడంలో విశ్వవిద్యాలయాల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమీక్ష సమావేశంలో లోకేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన పాదయాత్రలో ఎంతో మంది యువతను కలిశానని, సర్టిఫికెట్లు చేతిలో ఉన్నా ఉద్యోగాలు లేక గందరగోళంలో ఉన్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నానని తెలిపారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యలో ప్రధానంగా ఐదు అంశాలపై దృష్టి సారించాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకురావాలని, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్‌లు పెంచి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని సూచించారు.